PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం *** విజయవాడ మంగళవారం 6-3-1973 Regd. H No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 59 సంచిక 324, 6 పుటలు వెల 16 పైసలు ఎక్స్‌ప్రెస్‌జుడ్యూటీ 2 పైసలు మొత్తం 18 పైసలు

304267

ప్రతి శుక్రవారం ఆంధ్రసచిత్ర వారపత్రిక తప్పక చదివి చదివించండి
కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో, తాజా సినీ వార్తలతో వెలువడుచున్నది.

ప్రకటన

ఇందు మూలముగా ప్రజలందరికి తెలియజేయునది ఏమనగా "కూజా బీడీలు" కొనుటకు లాగడ ప్రకటించిన తేది 28-2-1973 నుండి తేది 31-5-1973 వరకు గడువు పొడిగించనైనది. కావున మా అదృష్టమును పరీక్షించుకొనండి.

ఇట్లు
కూజా బీడీ ఫ్యాక్టరీ,
తేది 28-2-73. వరంగల్.

ప్రత్యేకాంధ్ర వినా మార్గంలేదు: ప్రధానమంత్రికి బి. వి. స్పష్టీకరణ

వేర్పాటుకు తక్షణం అంగీకరించకుంటే ఉద్యమం తీవ్రతరం కాగలదని సుబ్బారెడ్డి వెల్లడి

ప్రధానితో అర్ధగంట సేపు మాజీఉపముఖ్యమంత్రి చర్చ

మరొకసారి శ్రీమతి గాంధిని కలుసుకోగల అవకాశం

న్యూఢిల్లీ, మార్చి 5: ఆంధ్రోద్యమ నాయకుడు, మాజీ ఉపముఖ్యమంత్రి, శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకుని ప్రత్యేక రాష్ట్రం మినహా మరిదేనికి ఆంధ్ర ప్రజలు సంతృప్తి చెందబోరని స్పష్టంగా తెలియజేశారు. వేర్పాటు కోరికపై ఒక నిర్ణయాన్ని అంతకుముందు ఆయన ప్రధానికి అందజేశారు.

ప్రధానితో శ్రీ సుబ్బారెడ్డి సమావేశం 30 నిముషాలు జరిగింది. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధనకై ఆంధ్రప్రాంతంలో సాగుతున్న ఆందోళన గురించి ఆంధ్రప్రాంతంలో పరిస్థితి గురించి ఆయన ప్రధానికి ఎరుక పరచారు.

ఉపముఖ్యమంత్రి పదవికి రాజీనామా ఇచ్చిన తర్వాత డిశంబర్ 8 న శ్రీ సుబ్బారెడ్డి ప్రధానిని మొదట కలుసుకున్నారు. ఇప్పుడు రెండవసారి కలుసుకున్నారు.

నేడు ఆయన ప్రధానిని కలుసుకున్నప్పుడు దేశీయాంగ సహాయ మంత్రి శ్రీ రామ్‌నివాస్‌మీర్డా కూడా అక్కడ వున్నారు. ప్రధానిని కలుసుకున్న తరువాత శ్రీ సుబ్బారెడ్డి విడిగా శ్రీ మీర్డాను కలుసుకున్నారు.

ప్రధాని చేసిన సూచననుసరించి దేశీయాంగమంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్‌ను కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ శంకర్ దయాల్‌శర్మను తాము కలుసుకోనున్నామని శ్రీ సుబ్బారెడ్డి తెలియ జేశారు.

ఆ తర్వాత, అవసరమైతే, ఆయన మరొకసారి శ్రీమతి గాంధిని కలుసుకోవచ్చు.

వేర్పాటు కోర్కెపై ప్రధానికి పత్రం సమర్పించిన అనంతరం, ఆంధ్రలో సాగుతున్నది ప్రజోద్యమం అని శ్రీమతి గాంధికి తెలియజేశామని శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు. అన్నివర్గాలకు చెందిన ప్రజలలో మాటికి 90 నుంచి 95 మంది వరకు ప్రత్యేక రాష్ట్రం కోరుతున్నారని ఆయన ప్రధానితో చెప్పారు.

ప్రత్యేక రాష్ట్రం మినహా మరి దేనికి ప్రజలు సంతృప్తి చెందబోరని ఆయన శ్రీమతి గాంధికి తెలియ జేశారు.

విభజనవల్ల ఆంధ్రప్రదేశ్‌లోను, యితర రాష్ట్రాలలోను కూడా ఉత్పన్నం కాగల సమస్యలను గురించి ఆలోచించవలసిందని ప్రధాని ఆయనను కోరారు.

తమకు ఆంధ్ర గురించి మాత్రమేతెలుసు పని, వేర్పాటుకు వెంటనే అంగీకరించకపోతే ఉద్యమం మరింత తీవ్రమవుతుందని మాత్రమే తాము చెప్పగలమని శ్రీ సుబ్బారెడ్డి జవాబిచ్చారు.

శ్రీమతి గాంధి ఏనయినా ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు చేశారా అని అడుగ్గా, "లేదు. అసలు ఎలాంటి సూత్రం సూచించ లేదు" అని శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు.

తమ కోర్కె విషయంలో శ్రీమతి గాంధి ఎలాంటి అభిప్రాయం వ్యక్తం చేయలేదని ఆమెతో సంభాషణలు కొనసాగుతాయని శ్రీ రెడ్డి అన్నారు.

శ్రీ దీక్షిత్‌ను, డాక్టర్ శర్మను కలుసుకొనడానికి యిక్కడ వుండవలసిందని కూడా ప్రధాని కోరారని, సాధ్యమైనంత త్వరగా తాము వారిని కలుసుకుంటామని శ్రీ సుబ్బారెడ్డి తెలిపారు.

—:o:—

కాంగ్రెస్ బ్రతకాలంటే ప్రత్యేక ఆంధ్ర తప్పనిసరి

మూర్తిరాజు స్పష్టీకరణ

గన్నవరం, మార్చి 5: నేటి ఉదయం 10-35 గంటలకు హైదరాబాదు నుంచి వచ్చిన విమానంలో మాజీమంత్రి శ్రీ మూర్తిరాజు ఇక్కడ దిగి ఆయన తల్లిగారి భర్మ నిమిత్తం స్వగ్రామం వెళ్లారు.

శ్రీ మూర్తిరాజు ఆంధ్రపత్రికతో విలేఖరితో మాటాడుతూ కాంగ్రెస్ బ్రతకాలంటే ఆంధ్ర రాష్ట్రం తప్ప మరే మార్గం లేదని ఢిల్లీలో జరుగుతున్న చర్చలు ఇంకా పొడిగింపబడవచ్చునని అక్కడ అందరిలోను ప్రత్యేక ఆంధ్ర ఏర్పాటు ఉద్దేశ్యం కనిపిస్తూ ఉన్నదని ఆయన అన్నారు. కాంగ్రెస్‌ను విమర్శించుట గూర్చి మీ అభిప్రాయం ఏమిటని ప్రశ్నించగా? చేసే వారికి చెప్పే వారికి చాలా తేడా ఉన్నదని ఏ పార్టీ వారు చేసిన, చేసిన భారీ నందరిని గౌరవించాలే కాని విమర్శించడం మంచిది కాదని ప్రస్తుతం ప్రత్యేక ఆంధ్ర అవసరం గూర్చి మాట్లాడాలే గాని విమర్శించుట వల్లైన పద్ధతిగాదని అది రాష్ట్ర శ్రేయస్సుకు కూడా మంచిది కాదని ఎవరు ఏమి చేసినా ప్రత్యేక ఆంధ్రకై ఉపయోగపడేట్లు చేయడం తప్ప అనవసరాలు అభాండాలువేయడంవంచిదికాదని అనుభవంగల

(మిగతా 2 వ కాలంలో)

"విద్యాసంవత్సరం రద్దయ్యే ప్రశ్న లేదు"

అధికారులతో చర్చల అనంతరం ఆంధ్ర యూనివర్శిటీ విద్యార్థి నాయకుల ప్రకటన

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్టణ, మార్చి 5: విద్యార్థి నాయకులు ఆంధ్ర విశ్వవిద్యాలయం అధికారులను కలుసుకొన్నారని విద్యా సంవత్సరాన్ని రద్దు చేసే అవకాశాన్ని అధికారులు త్రోసిపుచ్చారని ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యార్థి కార్యాచరణ సంఘం అధ్యక్షుడు శ్రీ జి. కె. రాజ కన్వీనర్ శ్రీ జి. వి. వి. విజయకుమార్ ఇక్కడ తెలియజేశారు.

మార్చి 10వతేదీలోగా విద్యార్థులు తరగతులకు హాజరు కానట్లయితే విద్యా సంవత్సరం రద్దు జరుగుతుందని కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలు నిరాధారమని వారు పేర్కొన్నారు. కర్నూలు, విశాఖపట్నంజిల్లాలలో విద్యార్థులు తరగతులకు హాజరు అవుతున్నట్లు వచ్చిన వార్తలను సమ్మె వద్దనీ, విద్యార్థిలోకాన్ని తప్పుదోవ పట్టించడానికి ఇవి ఉద్దేశింపబడినాయని వర్ణనాత్మకమైన వెన్నుపోటు పొడవడానికి ప్రయత్నిస్తున్న రాజకీయ వేత్తల ఎత్తుగడలకు ఎరకావద్దని వారు విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.

విద్యార్థి నాయకుడు శ్రీ శేషగిరి రావు జైలు అధికారులు శోధించ చేయడాన్ని వారు నిరసిస్తూ ఇలాంటి చర్య అవమానకరమని అన్నారు.

నిరాహారదీక్ష

విశాఖపట్నం మెయిన్ రోడ్డుమీద రద్దీగా వుండే కె. జి. ఆసుపత్రి కూడలిపద్దు ఆంధ్ర విశ్వవిద్యాలయ విద్యార్థుల రిలే నిరాహారదీక్షా శిబిరాన్ని ఏర్పాటుచేశారు. విద్యార్థి సంక్షేమ విభాగం డీన్ శ్రీ కె. శ్రీమన్నారాయణ ఈ శిబిరానికి ప్రారంభోత్సవం చేశారు. శ్రీ శేషగిరి రావు, శ్రీ ప్రకాశ్ నిన్న రిలే నిరాహారదీక్ష చేశారు.

ఇదిలా వుండగా నేటి నుంచి విశ్వవిద్యాలయానికి రావలసిందిగా ఆధ్యాపకులకు సిబ్బందికీ విశ్వవిద్యాలయ అధికారులు ఆదేశించారు. విశ్వవిద్యాలయం వారు ఇంటికు ముందు ఒక పత్రికా ప్రకటన చేస్తూ విద్యార్థుల క్షేమం కోరి మార్చి 10నుంచి తరగతులకు హాజరయి నట్లయితే తాము తరగతులకు నిర్వహించి సిలబస్‌ను పూర్తి చేయడం ద్వారా విద్యార్థులకు తోడ్పడగలమని పేర్కొన్నారు. మార్చి 10వ తేదీ ఈ నెలలో రెండవ శనివారం. ఆ రోజున విశ్వవిద్యాలయ కార్యాలయాలకు సెలవు దినం. అందువేత మార్చి 12 వ తేదిన అంటే సోమవారంనాడు అధికారులు కళాశాలలను తెరవవచ్చు. హాస్టల్స్‌ను తెరిచేది లేనిది అధికారులుతెలియచేయలేదు. రెండుహాస్టల్స్‌లో ప్రస్తుతం వుంటున్న విద్యార్థినులు తమ కయితే వసతి లభించింది కాని భోజన సదుపాయాలు లేకుండున్నారు. వీరిలో చాలా మంది ఇతర జిల్లాలనుంచి వచ్చినవారున్నారు. హాస్టల్ సౌకర్యాలు పునరుద్ధరించబడకపోయి నట్లయితే 12వ తేదీన వచ్చే విద్యార్థులకు చాలా ఇబ్బంది కలుగుతుందనుకొంటున్నారు.

(1 వ కాలం తరువాయి)

పెద్దలంతా ప్రత్యేక ఆంధ్ర ఏర్పాటుకై కృషి చేయాలని, విమర్శలు అభాండాలు అని వాటిపైతే మనకు రాష్ట్రం వచ్చినా కూడా తగినులేగాని మరేమి మిగలవని దక్షత్వంతో కృషిచేసి రాష్ట్రం సంపాదిస్తారని ఆశిస్తున్నాను అని మూర్తిరాజు అన్నారు.

జై ఆంధ్ర పార్టీ గురించి మీ అభిప్రాయం ఏమిటలని అడుగగా ఇప్పటికే పార్టీలు అనేకం ఉన్నాయని ఉన్నపార్టీలే చాలక కొత్తపార్టీ ఏర్పాటువల్ల ఉపయోగం లేదని ప్రత్యేకరాష్ట్రం ఏర్పాటు ధ్యేయంగా పెట్టుకుని అయోపత్యంగా ఉండుటంవల్ల ఉపయోగం ఉన్నదని ఆయన అన్నారు.

మొన్న ఢిల్లీనెళ్లినప్పుడు శ్రీమతి ఇందిరా గాంధీని, రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని కలసుకున్నామని తిరిగి రాను 7వ తేదిన ఢిల్లీ వెళతామని చెప్పారు.

గన్నవరం వాతావరణ పరిశోధనా కేంద్రం సిబ్బందికి జనవరి, ఫిబ్రవరిమాసాల జీతాలు ఇంతవరకు అందలేదని రోజురోజుకు పెరుగుతున్న అధికధరలవల్ల చాలా ఇబ్బందులకు గురిఅవుతున్నారని వెంటనే జీతాలు భర్తీ ఏర్పాటు చేయగలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరటమైంది.

యుగోస్లావియా ప్రధాని ఢిల్లీ రాక

న్యూఢిల్లీ, మార్చి 5: యుగోస్లావియా ప్రధాని శ్రీ జనుల్‌బిజెడిక్ నేడిక్కడకు వచ్చిన సందర్భంలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రభుత్వులు ఘనస్వాగతమిచ్చారు.

యుగోస్లావియాప్రధాని దంపతులు మన దేశంలో అయిదు రోజులపాటు వుంటారు.

స్వాగత విమర్యాదానికి విమానాశ్రయానికి వచ్చిన వారిలో విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్, నౌకా, రవాణాశాఖ మంత్రి శ్రీ రాణబహదూర్, దేశీయాంగశాఖసహాయ మంత్రి శ్రీ ఆర్. ఎన్. మిర్డా, ఢిల్లీలెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ బాలేశ్వరప్రసాద్‌లు వున్నారు.

యుగోస్లావియా ప్రధాని శ్రీ బిజెడిక్ స్థానిక సందర్శనాన్ని స్వీకరించారు. ఈయన ఢిల్లీలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, తదితర కేంద్ర నాయకులతో సంభాషణలు జరుపుతారు.



బిజాపూర్‌లో నిజలింగప్ప అరెస్టు

బెంగుళూరు, మార్చి 5: సంస్థా కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్పను మరి 24 మంది ఇతరులను నేడు బిజాపూర్‌లో సత్యాగ్రహం చేసినందుకు పోలీసులు అరెస్టు చేశారని అధికారపూర్వకంగా నేడిక్కడకు సమాచారం చేరింది.

దుర్భిక్ష ప్రాంతాలలో పెద్దయెత్తున సహాయ కార్యక్రమాలు అమలు జరుపవలసిన అవసరాన్ని ప్రభుత్వం దృష్టికి తెచ్చేందుకు సంస్థా కాంగ్రెసు బీదరు, గుల్బర్గా, బిజాపూర్‌లలో సత్యాగ్రహ ఉద్యమాన్ని ప్రారంభించింది.

ఇతర కేంద్రాలలో

వైజాపూరు రాష్ట్రంలో ఉత్తర బాగాన గల దుర్భిక్ష ప్రాంతాలలో పెద్దయెత్తున సహాయ కార్యక్రమాలు అమలు జరుపడం అవసరమన్న విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చేందుకు సంస్థా కాంగ్రెసు అగ్రనాయకులు గుల్బర్గా, బీదర్, బిజాపూర్‌లలో నేడు సత్యాగ్రహాలు ప్రారంభించారు.

సంస్థా కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప, మాజీముఖ్యమంత్రి, ఎస్. పి. పి. సి. (సంస్థా) అధ్యక్షుడు శ్రీ వీరేంద్రపాటిల్ సహా పెక్కుమంది నాయకులు సత్యాగ్రహంలో పాల్గొన్నారు.

శ్రీ నిజలింగప్ప బీజాపూర్‌లోని డిప్యూటీ కమిషనర్ కార్యాలయం ఆవరణలోను, శ్రీ వీరేంద్రపాటిల్ గుల్బర్గాలోని డిప్యూటీ కమిషనర్ కార్యాలయం ఆవరణలోను బైటాయించారు.

కేంద్రంలో మాజీ ఉపమంత్రి శ్రీ ఎస్. ఎస్. సురుపాదస్వామి బీదర్‌లోని డిప్యూటీ కమిషనర్ కార్యాలయానికి వెళ్లిన ప్రదర్శనకు నాయకత్వం వహించారు.

వీరిని అరెస్టు చేసి పుండ నప్పుడనిని,ఇక్కడి పోలీసు ఉన్నతాధికారి ఒకరు చెప్పారు.

ప్రధానమంత్రి ఈ నెల 10వ తేదీన మైసూరు రాష్ట్రంలోని దుర్భిక్ష ప్రాంతాలలో పర్యటనకు వస్తారు.

లోక్‌సభలో సభ్యుని ఆగ్రహ ప్రదర్శన

న్యూఢిల్లీ, మార్చి 5: ధన్‌బాద్ సమీపంలో బొగ్గుగని కార్మికులపై గత శనివారం నాడు పోలీసులు కాల్పులు జరిపినందుకు నిరసనగా నేడు లోక్‌సభలో ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ ధన్‌షాప్రధాన్ (సుధ్యుజబెక్) చరచర ముందుకు వెళ్ళి తన సైకోటు చించివేసి, "కార్మికులం కాల్చినానికి బదులు నన్నుకాల్చండి"అని గుండె చూపి ఆవేశంతో గద్దించి అడిగారు.

ధన్‌బాద్‌వద్ద పోలీసు కాల్పులలో నలుగురు మరణించారని, ఈ సంఘటనపై ప్రభుత్వం సంజాయిషీ చెప్పాలని పెక్కుమంది ప్రతిపక్ష సభ్యులు గట్టిగా కోరారు.

దీనిపై ప్రభుత్వం ఒక ప్రకటన చేయాలని సభాపతి ప్రభుత్వాన్ని ఆదేశించారు." ■

న్యూఢిల్లీ, మార్చి 5: శ్రీమతి నందినీ సత్పతి ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి నేడిచ్చట ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకుని, గత వారంలో తన మంత్రివర్గ పతనానికి దారి తీసిన పరిస్థితులను వివరించారు. గతరాత్రి యిక్కడికి వచ్చిన శ్రీమతి సత్పతి కాంగ్రెస్ అధ్యక్షుణ్ణి, తదితర నాయకులను కూడా కలుసుకుని ఒరిస్సా రాజకీయాలను గురించి సమాలోచనలు సాగిస్తారు.



'ఏందుకా వెధవ నవ్వు!'

విద్యుత్ సిబ్బంది సమ్మె కొనసాగింపుకు నిర్ణయం

విజయవాడ, మార్చి 5: ఆంధ్ర ప్రాంతంలోని 12 జిల్లాల 'విద్యుత్ ఉద్యోగులు' కూడా 'సమ్మెను' కొనసాగించడానికే నిర్ణయించారు. మిగిలిన 12 జిల్లాల రాష్ట్ర కార్యదర్శులతో కూడిన రాష్ట్ర కార్యవర్గ సమావేశం సుదీర్ఘ చర్చల అనంతరం పై నిర్ణయం తీసుకున్నది.

రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి శ్రీ పి. సత్యనారాయణరావు అధ్యక్షత వహించారు. సమ్మె కొనసాగించాలన్న నిర్ణయం ఏకగ్రీవంగా గైకొనబడినట్లు, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. ఎ. ఎస్. కామేశ్వరరావు ప్రకటించారు.

సమ్మెలో గల ఉద్యోగులకు ప్రజలు, వాణిజ్య సంస్థలు అందిస్తున్న సహాయాన్ని కొనసాగించవలసిందని, ఇతరులకు అందిన సహాయానికి కృతజ్ఞత తెలుపుతూ కార్యదర్శి పేర్కొన్నారు. శ్రీ ఇ. మునికుమార్ వందనసమర్పణ చేశారు.

మ్యునిసిపల్ ఉద్యోగులు సమ్మె కొనసాగించాలి: రాష్ట్ర కార్యదర్శి శ్రీ కె. జె. గుప్తా విజ్ఞప్తి

విజయవాడ, మార్చి 5: మునిసిపల్ మినిస్టీరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి శ్రీ కె. జె. గుప్తా యిలా ప్రకటిస్తున్నారు:

ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర సిద్ధికై ఉద్యోగులు, విద్యార్థులు ప్రారంభించిన రాష్ట్రోద్యమము పతాకస్థాయికి చేరినందున లక్ష్యం సిద్ధించేవరకు ఉద్యోగులు సమ్మెను కొనసాగించవలసి వున్నది.

ఈ ఉద్యమాన్ని పక్షపాతాల విచ్ఛిన్నము చేయడానికి ప్రభుత్వము, కొన్ని రాజకీయ పక్షాలు, వ్యక్తులు ప్రత్యేకప్రయత్నాలుచేస్తూ వదంతులను, వీరికార్తలను వ్యాపింపజేయుచున్నారు. ఈ నీలికార్తలను విశ్వసించవద్దని మున్సిపల్ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సంఘం పిలుపు యిచ్చేంతవరకు సమ్మెను సాగించవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

కార్మిక నాయకుడుగా పేరొందిన గవర్నర్ చేసిన విజ్ఞప్తి యీ మహోద్యమాన్ని విచ్ఛిన్నము చేయటానికి, ఉద్యోగులలోనున్న సంఘీభావము, ఐకమత్యమును దెబ్బ తీయటానికి, ఉద్దేశపూర్వకముగా చేసిన ప్రయత్నము గనుక యిట్టి ప్రలోభములకు లోనుకాకుండ ఉద్యోగులకువిజ్ఞప్తిచేయుచున్నాను. ప్రభుత్వోద్యోగుల సంయుక్త కార్యాచరణ సంఘపు నాయకులూడా, గవర్నర్ చేసిన విజ్ఞప్తిని తిరస్కరిస్తూ, రాష్ట్రం సిద్ధించేవరకు సమ్మెను కొనసాగించాలని తీర్మానించినందులకు కార్యనిర్వాహకులు తెలియజేయుచున్నాను.

రాష్ట్రమునిసిపల్ ఉద్యోగుల కార్యాచరణ సంఘం ఈ నెల 10వ తేదీన గుంటూరులో జరుగును. గౌ॥ రాష్ట్ర బి. సి. ఎ. సభ్యులు, జిల్లా కన్వీనర్లు తప్పక హాజరుకావలసినదని కోరుతున్నాను.

విజయవాడ కేంద్ర కార్యాలయాల ఎదుట పికెటింగ్‌లు

విజయవాడ, మార్చి 5: నేటి ఉదయం స్థానికయువకులు అనేకులుపట్టణకేంద్ర కార్యాలయాలఎదుట పికెటింగ్‌లు చేశారు. ఆర్. టి. సి. డివిజనల్ కార్యాలయం మున్నగు కార్యాలయాల పనిని నేడు అంతరాయం కలిగింది.

విజయవాడ సిటీ యువజన కాంగ్రెస్ ఆర్గనైజరు బి. ఇంద్రమోహన్ రెడ్డి ఆధ్వర్యాన యీ పికెటింగ్‌లు జరిగాయి.

అయా యీ క్రింది విధంగా ప్రకటించారు:

విజయవాడ విద్యార్థి కార్యాచరణ సమితి అధ్యక్షులు కె. ప్రసాదరావు, ఉపాధ్యక్షులు పి. హెచ్. కమలాకరరావు, కాకాని బ్రిగేడ్ అధ్యక్షులు, ఆర్గనైజరు ఎ. శివాజి, ఎ. జయప్రకాశ్, విద్యార్థి నాయకుడు కె. ఎల్. రాఘవరావుల నాయకత్వాన వివిధ సంఘముల కార్యకర్తలు సుమారు 100మంది సెంట్రల్ ఎక్సయిజు కార్యాలయము, ఇన్‌కంటాక్స్ ఆఫీసు, పోస్టల్ సూపరింటెండెంటు ఆఫీసు, సెంట్రల్ చేనేత సహకార సంఘము, భారతీయఆహారసంస్థ కార్యాలయము, ఆర్. టి. సి. డివిజనల్ ఆఫీసు, ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్యాలయాల ఎదుట పికెటింగ్ చేసి మూసివేసినట్లు ఆయన ప్రకటించారు.

కౌలాలంపూర్‌కు రాష్ట్రపతి రాక

విమానాశ్రయంలో ఘనమైన స్వాగతం

కౌలాలంపూర్, మార్చి 5: రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేటి మధ్యాహ్నం ఇక్కడికి ప్రత్యేక విమానంలో చేరారు. ఆయనకు విమానాశ్రయంలో ఘనమైన స్వాగతం లభించింది. రాష్ట్రపతి ఐదురోజుల పాటు మలేసియాలో పర్యటిస్తారు.

వేలాది ప్రజలు—ముఖ్యంగా స్థానికంగా ఉన్న భారతీయ సంతతివారు రాష్ట్రపతికి స్వాగతం చెప్పడానికి విమానాశ్రయానికి వచ్చారు.

కలకత్తా, మార్చి 5: రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేటి ఉదయం ఇక్కడినుంచి మలేసియాకు బయలుదేరి వెళ్లారు. ఆయన బాంకాక్‌మీదుగా కౌలాలంపూర్ వెడతారు. మలేసియాలో రాష్ట్రపతి నాలుగురోజుల పాటు పర్యటిస్తారు.

రాష్ట్రపతివెంట ఆయన సతీమణి శ్రీమతి సరస్వతిగిరి, పార్లమెంటుసభ్యుడు శ్రీ వి. శంకరగిరి, కేంద్ర సహాయమంత్రి శ్రీ షా నవాజ్‌ఖాన్ వెళారు.

పశ్చిమబెంగాల్ గవర్నర్ శ్రీ ఎ. ఎస్. డయాస్, ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థశంకర్‌రే ప్రభృతులు రాష్ట్రపతికి వీడ్కోలు చెప్పారు. తమ మలేసియా పర్యటన జయప్రదం కాగలదనే విశ్వసిస్తున్నామని రాష్ట్రపతి విలేఖరులతో అన్నారు.

ఒరిస్సాలో రాష్ట్రపతి పాలన

రాజ్యసభ నుండి ప్రతిపక్షాల వాకౌట్

న్యూఢిల్లీ, మార్చి 5: ఒరిస్సాపై రాష్ట్రపతి ప్రకటనను నేడు రాజ్యసభలో ప్రవేశపెట్టినందుకు నిరసనగా మితవాద కమ్యూనిస్టుపార్టీ, ముస్లింలీగ్, ఒకరిద్దరు ఇండిపెండెంట్ సభ్యులు మినహా ప్రతిపక్ష సభ్యులందరూ సభనుండి వాకౌట్ చేశారు. ఈ ప్రకటన "రాజ్యాంగ నిరుద్ధమైన పత్రం" అని వారు పేర్కొన్నారు.

ఒరిస్సా గవర్నర్ చర్య "పక్షపాతంతో కూడి వున్నదని, ప్రజాస్వామ్యానికి మానభంగం చేయడం జరిగిందని" స్వతంత్ర, జనసంఘం, డి. ఎం. కె, మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ, సోషలిస్టుపార్టీలకు చెందిన సభ్యులు పేర్కొనగా, రాష్ట్రపతి కేవలం రబ్బరు స్టాంపుగా పని చేయరాదని, అలా పని చేస్తే రాష్ట్రపతిని అభిశంసించడం సముచితం కాగలదని సంస్థా కాంగ్రెస్ నాయకుడు శ్రీ మహావీర్‌త్యాగి పేర్కొన్నారు.

ఒరిస్సాలో ప్రజాస్వామ్యాన్ని చిత్రవధ చేయడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రపతి దురదృష్టవశాత్తు ఈ విషయంలో "కుమ్మక్కు"యినారని శ్రీ ఎల్. కె. ఆద్వాని (జనసంఘం) అన్నారు. ఈ రకమైన పరిస్థితిలో ఎలా ప్రవర్తించాలో సభ్యులు తీవ్రంగా ఆలోచించాలని ఆయన కోరారు.

ప్రకటన పత్రాన్ని సభలో ప్రవేశపెట్టడంపై "న్యాయబద్ధమైన, చెల్లుబాటుగాగల ఆభ్యంతరం" ఏదీ లేదని సభాధ్యక్షుడు శ్రీ జి. ఎస్. పఠక్ తమ తీర్పును ప్రకటిస్తుండంగా వాకౌట్ జరిగింది.

మీరట్‌లో అనుమానాస్పదమైన పరిస్థితుల్లో తిరుగుతున్న పాకిస్తానీయుని అరెస్టుపై ప్రతిపాదించబడిన సావధాన తీర్మానంపై చర్చలో పాల్గొనడానికిగాను, సంస్థా కాంగ్రెస్, జనసంఘం, సోషలిస్టుపార్టీల సభ్యులు వాకౌట్ చేసిన కొద్ది నిముషాలకే తిరిగి సభలోకి వచ్చారు.

ఒరిస్సాపై లోక్‌సభలో వాయిదా తీర్మానానికి అనుమతి నిరాకరణ

న్యూఢిల్లీ, మార్చి 5: ఒరిస్సాలో నందినీ సత్పతి మంత్రివర్గ పతనం, తదనంతర పరిణామాలపై శ్రీ పీలూమోడీ (స్వ) ప్రతిపాదించిన వాయిదా తీర్మానం స్వీకరణకు లోక్‌సభ నేడు అనుమతి నిరాకరించింది.

తీర్మానానికి అనుకూలంగా 41 మంది సభ్యులు మాత్రమే లేచి నిలబడ్డారు.

కనీసంగా అవసరమైన 50 మంది సభ్యుల మద్దతు లేనందున తీర్మానం తిరస్కరించబడిందని సభాపతి చెప్పారు.

—:o:—

పంచాయతీ సిబ్బంది సమ్మె కొనసాగింపు

విజయవాడ, మార్చి 5: ఆంధ్ర పంచాయితీ (మినిస్టీరియల్) ఉద్యోగులు, ఆంధ్ర ఉద్యోగుల సంఘాల సంయుక్త మండలి నిర్ణయానుసారం ప్రత్యేకరాష్ట్రం కోసం సమ్మెను కొనసాగిస్తారని ఈ పంచాయితీ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ జి. బి. కృష్ణదాసు నేడొక ప్రకటన చేశారు. ఈ సంఘం ఇతరులతోపాటు డిశంబరు 7 నుంచి సమ్మె చేస్తున్నారు.

ఆంధ్రపత్రిక

"ప్రమాది" నామ సంవత్సర పంచాంగం

క్రొత్త సంవత్సరంలో ఉగాది పండుగకు ప్రతి యింటికి పంచాంగము అవసరముంటుంది. చాలా కాలంగా ఆంధ్ర పతిక పంచాంగము ప్రఖ్యాతి చెందియున్నది.

మా "ప్రమాది" నామ సంవత్సర పంచాంగము వెలువడినది

వెల: 1 రూపాయి

పోస్టులో వంపుటకు రూ. 2-00

వివరములకు:-

మేనేజరు, ఆంధ్రపతిక, మద్రాసు—1,
లేక విజయవాడ—3.

బంగ్లా - పాక్ శత్రుత్వం తొలగలేదు: ముజిబ్ ప్రకటన

లండన్, మార్చి 5: పాకిస్తాన్—బంగ్లాదేశ్‌ల మధ్య శత్రుత్వ చర్యలు యింకా అంతం కాలేదని, అందువల్ల పాకిస్తానీ యుద్ధఖైదీల విషయంలో జెనీవా ఒప్పందం వర్తించదని, బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజిబుర్ రెహమాన్ నేర్కొన్నారు.

బంగ్లాదేశ్‌ను పాకిస్తాన్ గుర్తించలేదని అధ్యక్షుడు భుట్టో యిప్పటికీ దానిని ముస్లిం భూభాగమైన బంగ్లాదేశ్‌అని అంటున్నారని షేక్ చెప్పారు.

ఒక స్వతంత్ర టెలివిజన్ సంస్థ కిచ్చిన యింటర్వ్యూలో షేక్‌చెప్పిన అభిప్రాయాలు నిన్న ఇక్కడ ప్రచారమైనాయి.

శ్రీ భుట్టో తమ స్వదేశంలో అయోమయం సృష్టించారని, పశ్చిమ పాకిస్తాన్‌లో జనవ్యాప్త సేకరణ జరిపి వాయువ్య సరిహద్దు రాష్ట్రంలోని నటూన్లు, బలూచిలో సింధ్‌ప్రజలు పశ్చిమ పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా పోటు చేస్తారని షేక్ అన్నారు.

భుట్టో ప్రకటన

పాకిస్తాన్ అధ్యక్షుడు భుట్టోతో గవర్నర్ కూడా ఈ టెలివిజన్ కార్యక్రమంలో పాల్గొనడం ప్రారంభమైంది.

పాకిస్తాన్ యుద్ధఖైదీల విడుదల పై చర్చలు జరగాలంటే బంగ్లాదేశ్‌ను గుర్తించాలన్న షరతు పెట్టడానికి వీలులేదనిఆయన మరొకసారి స్పష్టం చేశారు.

"నేను మరొక సారి దెబ్బతిన దలచుకోలేదు"అని ఆయన అన్నారు. షేక్ ముజిబుర్ రెహమాన్‌ను విడుదల చేయడానికి భారత్—పాకిస్తాన్ యుద్ధంముగిసిన తర్వాత తాము గైకొన్న నిర్ణయాన్ని మనసులో వుంచుకుని ఆయన ఈ మాట అన్నారన్నది స్పష్టం.

అంతా సవ్యంగా జరిగిపోయిందని షేక్ ముజిబుర్‌రహమాన్ తమతో చెప్పారని, శ్రీ భుట్టో అన్నారు. "కాని ఏం జరిగింది? మా ప్రజలు ఏమంటారు? నువ్వెక్కడి నాయకుడివయ్యా అంటారు"అని ఆయన పేర్కొన్నారు.

భారత్ పై విసురు

అంతేగాక, గడచిన 25 సం వత్సరాలుగా భారతదేశంలో తమకుగల అనుభవం విచారకరమైనదని శ్రీ భుట్టో అన్నారు. స్వయం నిర్ణయాధికారహక్కు అనేది అన్యుల్లంఘనీయం అని భారత్‌చెబుతున్నదనిపేర్కొంటూ కాశ్మీర్ సంగతి ఏమిటని ఆయన ప్రశ్నించారు. పాకిస్తాన్‌ను విచ్ఛిన్నం చేయాలన్న తలంపు లేదని చెప్పి, శాంతియుతంగా వుంటామని శపథం చేసిన భారత దేశం గడచిన 25 సంవత్సరాల కాలంలో అయిదుసార్లు పాకిస్తాన్ పై దాడి చేసిందని ఆయన ఆరోపించారు.

పాకిస్తానీ సైనికులు కొన్ని అత్యాచారాలు చేశారని అంగీకరించడానికి తాము సిద్ధంగా వున్నామని. అత్యాచారాలు జరిగివుంటే ప్రపంచమంతటికీ సంతృప్తి కలిగే విధంగా న్యాయం చేయడానికి తాము సిద్ధంగా వున్నామని ఆయన షేక్‌కు హామీ యిచ్చారు.

పాకిస్తాను రాదలచుకున్న బిహారుముస్లింలను స్వీకరిస్తారా అని అడగ్గా, "ప్రతివారు పుణ్యభూమికి వెళ్ళాలను కుంటారు. కాని ప్రతివారు వెళ్ళలేరు .....చాలా మంది అక్కడ జన్మించారు. వారికి అక్కడపొక్కులు వున్నాయి.అని శ్రీ భుట్టో జవాబిచ్చారు.

"తన పౌరుల పరిరక్షణ ప్రభుత్వ కర్తవ్యం. ఒక జాతి దేశం పుండాలని ముజిబ్ కోరుతున్నారు. ఆర్థికాభ్యున్నతికి తోడ్పడిన వారికి అక్కడ జీవించే హక్కు వున్నదన్న సూత్రాన్ని ఆయన అంగీకరించి తీరాలి" అని శ్రీ భుట్టో అన్నారు.

MACHINERY

"హెూకి"యంత్రములు ఇప్పుడు"ప్రారంభపు వెల్లింపులేనట్టి"యు సులభమైన ఇతరహైర్ పర్చేస్ పద్ధతులమీదను లభింపగలవు.వెల్డింగ్ ట్రాన్స్‌ఫార్మర్లు,తేలులు,ప్రింటింగ్‌బాండుషామినులు (శ్రేష్ఠమైనవి! నరసమైనవి!! వేలాది సంఖ్యలో దక్షిణఇండియాలో పనిచేస్తున్నాయి. 5 యేండ్ల హామీ. వెంటనేడెలివరిచేయబడును. Modi 28/E Post Office St Madras-1

ప్రకటన

శ్రీ సత్యనారాయణ టాకీస్‌కు మేనేజింగ్ పార్టనర్ అయిన శ్రీ వాసిరెడ్డి నారాయణరావుగారు వారి తాలూకా యీ దిగువ షెడ్యూలు ఆస్తులను L. I. C. వార్కి తనఖా పెట్టి రు. 20000/—లు రుణమునకు దరఖాస్తు పెట్టియున్నాడు. వారికి స్థలము అమ్మిన కొనరాజు పున్నయ్యగారు కొనరాజు సాంబశివరావుగారి వల్ల వ్రాయించుకున్న 12—5—1954 తేదీగల క్రయ దస్తావేజు వారివద్ద పోయినట్లు పున్నయ్యగారు చెప్పుచున్నారు. నారాయణరావుగారు పెట్టదలచిన తాకట్టుకు ఎవరైనా అక్షేపణ వున్నయెడల L. I. C. డివిజనల్ మేనేజరు, మదివీపట్నం వారికి ఈ పత్రిక తేదీ లగాయతు ఒక నెల రోజుల లోపుగా తెల్పుకోవలెను.

షెడ్యూలు : తెనాలి మునిసిపల్ వార్డు 7 బ్లాకు నెం. 5, T.S. NO. 174 రు లో 680 చదరపు గజముల స్థలము.

తెనాలి, 27—2—73 } మున్నవ వెంకట్రావయ్య అడ్వకేటు.

అనకాపల్లి కోఆపరేటివ్ అగ్రికల్చరల్ అండ్ ఇండస్ట్రియల్ సొసైటిలిమిటెడ్,

అమ్మకము

రన్నింగ్ కండిషనులో గల APV. 7631 అంబాసిడర్ కారు మావద్ద అమ్మకమునకు గలదు.

సీలు వేసిన కవర్లలో ఆఫర్లు ఈ క్రింది సంతకపుదారునికి తేది 15—3—1973 సా. 4 గంటలలోపు అందునట్లు కోరబడుచున్నవి. ఆఫర్లుతోపాటు ప్రాథమిక డిపాజిటు క్రింద రు. 1000/— లకు రోకుము లేక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అనకాపల్లి మా పేర్న బ్యాంకు డ్రాఫ్టుగాని జతపర్చి పంపవలెను.

బండిని ఏ పని రోజులలో నైనను మా ఆవరణలో తనిఖీ చేసుకొనవచ్చును. ఏ కారణము చెప్పకుండా ఏ ఆఫరునుగాని లేక అన్ని ఆఫర్లను అంగీకరించుటకు లేక నిరాకరించుటకు సొసైటీకి పూర్తి స్వేచ్ఛ గలదు. ఆసక్తిగల కొనుగోలుదారులు పూర్తి మొత్తమును చెల్లించి ఒక వారం రోజుల లోపుగా బండి పున్నదున్న స్థితిలో తీసుకొని వెళ్ళగలిగి యుండవలెను. లేనియెడల అతను చెల్లించిన ప్రాథమిక డిపాజిటు భుక్తపర్చుకొనబడును. అన్ని విషయములలోనూ ఈ క్రింది సంతకపుదారుని నిర్ణయమే ఆఖరుది.

వి. చిరంజీవి,
సెక్రటరీ.

దక్షిణ మధ్య రైల్వే

విజయవాడ డివిజన్ వర్క్స్ బ్రాంచి

టెండరు నోటీసు

తేది 1—4—1973 నుండి 31—3—1974 వరకు ప్రోగుపడునటువంటి ½ అంగుళమునకు తక్కువ ప్రమాణం గల సిండర్లతోకూడిన బొగ్గుబూడిదను కొనుగోలు చేసి తీసుకొనివెళ్ళుటకుగాను తేది 25—1—73 తో గల టెండరు నోటీసు నెం. B/W. 132/I/1/73—74 కు సంబంధించి టెండర్లు స్వీకరించు గడువు ఈ క్రింది నిధముగా పొడిగించబడినది.

(1) టెండరు ఫారములు జారీచేయుటకు ఆఖరు తేది 22—3—73 సా. 5 గంటలు
(2) ధరావతు చెల్లించుటకు ఆఖరు తేది 23—3—73 సా. 3 గంటలు
(3) టెండర్లు దాఖలుచేయుటకు ఆఖరు తేది 24—3—73 సా. 3 గంటలు
(4) టెండర్లు తెరువబడు తేది 24—3—73 సా. 3—30 గంటలు

టెండరు ఫారములు పోస్టుద్వారా పంపబడవు.

తేది 25—1—73 తేదితోగల టెండరు నోటీసు నెం. B/W. 132/I/1/73—74 లో తెలిపిన యితర నిబంధనలలో మార్పులేదు.

డివిజనల్ సూపరింటెండెంట్,
వర్క్స్ బ్రాంచి, విజయవాడ.

Pub. 457/72—73

అదనపు ఎస్. పి. పై అడ్వొకేట్ కేసు 17వ తేదీకి వాయిదా

విజయవాడ, మార్చి 5: కృష్ణాజిల్లా అదనపు పోలీసు సూపరింటెండెంట్‌పై హైకోర్టు న్యాయవాది శ్రీ ఏ. వి. కోటేశ్వరరావు గత నెల 20వ తేదీన దాఖలుచేసిన క్రిమినల్ కేసును నేటి ఉదయం కృష్ణాజిల్లా అదనపు మూడవ ప్రధాన తరగతి జ్యూడిషియల్ మాజిస్ట్రేటు శ్రీ ఎం. రామచంద్రారెడ్డి యీ నెల పదిహేడవ తేదీకి వాయిదా వేశారు. ఈ సారి నిందితుడు కోర్టువారి ఎదుట తప్పక హాజరు కావాలని కూడా న్యాయ మూర్తి ఆదేశించారు. నేడు శ్రీ సుకుమార్ తరపున కృష్ణాజిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ లక్ష్మీప్రతిరావు హాజరై "నిందితుడు అత్యవసరమైన పని పుండటం చేత రాలేక పోయారని,మరొక తేదీకి విచారణ వాయిదా కావాలని 540—ఏ సెక్షన్ క్రింద పిటిషన్ దాఖలు చేశారు. న్యాయమూర్తి కేసు విచారణను 17వ తేదీ శనివారానికి వాయిదా వేశారు.

అశ్వరావుపాలెంలో దొమ్మీ: ఒక వ్యక్తి మృతి: మరొకరిస్థితి ప్రమాదం

బందరు, మార్చి 5: దివితాలూకా లంకి అవనిగడ్డకు సమీపంలోని అశ్వరావుపాలెంలో మొన్న జరిగిన దొమ్మీలో కొండపీటి సీతారామస్వామి అనే ఆయన అక్కడికక్కడే మరణించాడు. కొండపీటి వెంకటేశ్వరరావు అనే ఆయన తీవ్రంగా గాయపడ్డాడు. ఈయనను బందరులోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. అక్కడ ఆయన పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నట్లు తెలుస్తోంది.

ఈ గ్రామంలో వెంకటేశ్వరరావును 8 మంది వ్యక్తులు కొడుతుండగా, సీతారామస్వామి జోక్యం చేసుకున్నాడనీ, అంత ఆయనను గొడ్డలితోను, బల్లెములతోను కొట్టారనీ, అంత ఆయన అక్కడికక్కడే మరణించాడనీ బందరు పోలీసు సూపరింటెండెంటు శ్రీ పి. వి. వి. సత్యనారాయణ చెప్పారు. ఈ దొమ్మికి గ్రామకక్షలు కారణమని తెలుస్తోంది. నిందితులు పారిపోయారు. (స్వ.వి)

ఆకునూరు అధ్యాపకుల సమ్మె

ఆకునూరు, మార్చి 5: ప్రత్యేకఆంధ్ర రాష్ట్ర ఉద్యమానికి మద్దతుగా ఆకునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు సెలవుల అవరతరం ఫిబ్రవరి 27 నుంచి సమ్మె చేస్తున్నారని సిబ్బంది సంఘం కార్యదర్శి తెలియ జేస్తున్నారు.

రాజమండ్రిలో నిరసన దినం: ఊరేగింపు, బహిరంగ సభ

(స్వకీయ విలేకరి)

రాజమండ్రి, మార్చి 5: కేంద్ర ప్రభుత్వ వైఖరికి అసమ్మతి సూచకంగా ఈనెల 2న రాజమండ్రిలో నిరసనదినం జరిపారు. ఈ సందర్భంగా బ్రహ్మాండమైన పూరేగింపులో న్యాయవాదులు, ఎన్.జి.ఓలు, విద్యార్థులు,మహిళలు, 4వతరగతి ఉద్యోగులు, పురపాలకసంఘఉద్యోగులు,పీడరుగువస్తాలు, కాకానిబ్రిగేడ్, ఆంధ్రసేన, యంగ్‌టర్క్స్ జై ఆంధ్ర యంగ్ స్టెర్స్, ఆంధ్రసేన, ఆంధ్ర సంఘర్షణ సమితి, యంగ్‌మెన్స్—వైశ్య అసోసియేషన్ ప్రతినిధులు ప్రత్యేకాంధ్ర నినాదాలు చేస్తూ పూరేగింపు జరిపారు. పూరేగింపు ప్రశాంతంగా జరిగింది.

అనంతరం శ్రీ క్రొవ్విడి లింగరాజు అధ్యక్షతను సుబ్రహ్మణ్య మైదానంలో బహిరంగసభజరిగింది. శ్రీమతి అద్దేపల్లివేంకటాంబదేవి, శ్రీయుతులు పాలాటి అప్పారావు, ఎస్. వి. చౌధురి, ఏడిద కృష్ణమూర్తి, దాసరి సత్యనారాయణ, వి. అరుణకుమార్, కుమారి కాకాని అరుణశేషు, శ్రీ టి. బాల సుబ్రహ్మణ్యం ప్రభృతులు ప్రత్యేకాంధ్ర ఉద్యమాన్ని కొనసాగించవలసి వున్నదని చెప్పారు.

అంతకు ముందు పట్టణ కార్యాచరణ సంఘం కార్యాలయాన్ని ఇన్నీసుపేటలో డాక్టర్ ఎ. బి. నాగేశ్వరరావు ప్రారంభించారు.

డిటెన్యూల విడుదలకు ఆంధ్రసేన విజ్ఞప్తి

ఆంధ్రసేన స్థానిక శాఖ అధ్యక్షుడు శ్రీ వి. ఎస్. చెంచులను అంతరంగిక భద్రతా చట్టం క్రింద అరెస్టు చేయడంవల్ల ఆయన స్థానే అధ్యక్షునిగా శ్రీ ఏడిద కృష్ణమూర్తిని ఎన్నుకున్నారు. శ్రీ చెంచులు అరెస్టును ఈ సమావేశం ఖండిస్తూ, డిటెన్షన్‌లో వున్న డాక్టర్ కె. రామలింగశాస్త్రి, శ్రీ ఎం. ఎస్. చారి, శ్రీ ఎస్. సుబ్బారావును విడుదల చేయాలని కోరారు.

పట్టణ సంస్థాకాంగ్రెస్ శ్రీ వి. తారాజి అధ్యక్షతను సమావేశమై శ్రీ చెంచులు అరెస్టును ఖండిస్తూ తీర్మానించింది.

క్రీడాకారుల ఊరేగింపు

తూర్పుగోదావరిజిల్లా పుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిన్న సాయంకాలం క్రీడాకారులు, క్రీడాకారిణులు గొప్ప పూరేగింపు జరిగింది. పూరేగింపు సుబ్రహ్మణ్య మైదానంనుంచి ప్రారంభమైంది. క్రీడాకారుల, క్రీడాకారిణులకు సంబంధించిన 30 సంస్థలు, క్లబ్‌లు, ప్రముఖవెయిట్ లిఫ్టర్స్,శరీరసౌష్ఠవప్రదర్శకులు,పుట్‌బాల్, క్రికెట్, టెన్నిస్‌బాట్, టేబుల్ టెన్నిస్, టెన్నిస్ ఆటగాండ్రు, ఆంధ్ర ప్రాంతం ఎథెలిటిక్స్ పూరేగింపులో పాల్గొన్నారు. పూరేగింపునకు ముందు జై ఆంధ్ర ఒలింపిక్ జ్యోతిని వెలిగించారు. శ్రీయుతులు పాతుల వీరభద్రరావు, సుంకర భాస్కరరావు, నందివాడ వెంకట్రావు. పి. కైలాస్, మాదిరెడ్డి చెన్నకేశవరావు నాయకత్వంలో జై ఆంధ్ర నినాదాలతో. ప్రత్యేకాంధ్రను వెంటనేర్పాటు చేయాలని కోరుతూ పూరేగింపుసాగింది.

డాక్టర్లు, న్యాయవాదులు, ఎన్.జి.ఒలు, నాల్గవ తరగతి ఉద్యోగులు, విద్యార్థులు, యువజనులు సహా ప్రత్యేకాంధ్రకై పోరాడుతున్న విభిన్న సంస్థల ప్రతినిధులు పూరేగింపులో పాల్గొన్నారు.

— — :o:— —

నెల్లూరు కలెక్టరు ఆఫీసు ప్రధానద్వారం గోడతో మూసివేత

నెల్లూరు మార్చి 5: స్థానిక కలెక్టర్ కార్యాలయం ప్రధానద్వారంపక్క నిన్న అడ్డుగా గోడకట్టి ద్వారం మూసివేశారు. గడచిన 66 సంవత్సరాల కాలంలో, బ్రిటీషు పాలన లోజుల్లోకూడా, ఎలాంటి ఆందోళనలు జరిగినా ఈ ద్వారాన్ని మూసివేయడం జరగలేదు. ఇప్పుడు ఈ ద్వారాన్ని మూసివేయడంవల్ల ప్రజలు జిల్లా ట్రెజరీ ఆఫీసు సమీపాన దక్షిణాన గల ద్వారంనుంచి కలెక్టర్ కార్యాలయంలో ప్రవేశించవలసివుంటుంది.

ప్రజలకు చాలా వీలుగావుండే ఈ ప్రధాన ద్వారాన్ని మూసివేసినందుకు పట్టణంలో ప్రజలు విమర్శిస్తున్నారు. (స్వ. వి.)

విద్యుత్, నీటి సరఫరా కొరత: కె. సి. కెనాల్ రైతుల సమస్య

కర్నూలు, మార్చి 5: జిల్లా రైతుల ప్రతినిధులు మాజీ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి అధ్యక్షతన ఇక్కడ సమావేశమై పొలాలకు నీటిని పెట్టడానికి విద్యుచ్ఛక్తి తక్కువగా ఉన్న విషయాన్ని గురించి చర్చించారు. రైతులకు విద్యుచ్ఛక్తి సరఫరా పరిమితంగా ఉన్నట్లు విన్నవించుకోవడానికి ఆంధ్రప్రదేశ్ గవర్నరు వద్దకు శ్రీ తిమ్మారెడ్డిని పంపించడానికి వారు తీర్మానించారు.

కడపజిల్లాలోని కర్నూలు—కడప కాల్వ ఆయకట్టుదార్లకు తరుణంలో తగినంత నీరు సరఫరా కాకపోతే సుమారు 30,000 ఎకరాల ఆహార పంటలు, వేరుశనగ ఎండిపోతాయని,నీటిలో సహా ప్రతి విషయానికి ఆందోళన, విన్నపాలు అవసరమైపోయాయని శ్రీ రెడ్డి తెలిపారు.

కె. సి. కాల్వలో నీరు తగ్గిపోవడం గురించి చర్చించడానికి, తుంగభద్ర ప్రాజెక్టుబోర్డు సభ్యులను కలుసుకొనడానికి మార్చి 10వ తేదీన నంద్యాలలో కర్నూలు—కడప కాల్వ ఆయకట్టుదార్ల సమావేశం జరుగుతుంది.

శాసనసభ్యుడు శ్రీ బొజ్జా వెంకటరెడ్డి అడ్వకేటు ఇ. వి. కొండారెడ్డి, నంద్యాల పంచాయితీసమితి అధ్యక్షుడు శ్రీ జి. రామభూపాల్‌రెడ్డి ఈ సమావేశానికి ఏర్పాట్లు జరుపుతారు. (స్వ. వి.)

కె. సి. కెనాల్‌లో నీటి ఎద్దడి

ప్రభుత్వానికి విజ్ఞప్తి

ప్రొద్దుటూరు, మార్చి5: కడపజిల్లాలో కె. సి. కెనాల్‌లో నీటి ఎద్దడి ఏర్పడిందని, గనుక ప్రభుత్వము వెంటనే కెనాల్‌లో నీటి సరఫరా పరిస్థితిని మెరుగుపరచాలని ఆయకట్టుదారుల సంఘం కార్యదర్శి శ్రీ ఎన్. సుబ్బారెడ్డి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

కె. సి. కెనాల్‌కు అదనంగా తుంగభద్ర జలాలను వదలినట్లు ప్రభుత్వము ప్రకటించి 15 రోజులకు పైగా అయినప్పటికీ కడప జిల్లాలో కె. సి. కెనాల్‌లో నీటిసరఫరా అభివృద్ధి అయినట్లుగాని, క్రమబద్ధం అయినట్లుగాని కనిపించడం లేదని ఆయన పేర్కొన్నారు.పైర్లు దెబ్బతినిపోయే ప్రమాదం ఉన్నదని, గనుక పి. డబ్ల్యు. డి. వారు నీటిసరఫరాను మెరుగుపరచాలని ఆయన కోరారు.

— — :o:— —

కలెక్టరు ప్రకటన:

కర్నూలు జిల్లాలో కళాశాలలు ప్రారంభం

కర్నూలు, మార్చి 5: కర్నూలు పట్టణంలో తన్న మిగిలిన ప్రాంతాలలోని ఉన్నత పాఠశాలలు, కళాశాలలు యీనెల 5 నుండి పనిచేయడం ప్రారంభిస్తాయని కర్నూలు జిల్లా కలెక్టరు శ్రీ టి. ఎస్. ఆర్. రావు తెలియజేశారు. కర్నూలు పట్టణంలోని ఉన్నత పాఠశాలలు, కళాశాలలను యీ నెల 7 నుండి తెరుస్తారు అని ఆయన తెలిపారు.

మార్చి 1వ తేదీన జిల్లాలో అన్ని ప్రాథమిక, అప్పర్ ప్రయిమరీ పాఠశాలలు తెరువబడినవనీ, 75 శాతం విద్యార్థులు హాజరవుతున్నారని కూడా కలెక్టరు చెప్పారు.

ఉపాధ్యాయుల సమ్మె

కర్నూలు ఉపాధ్యాయుల గిల్డు యీనెల 3వ తేదీన సమావేశమై, ఉపాధ్యాయులు ఈనెల 5వ తేదీన విద్యా సంస్థలకు హాజరై అరవ తేదీ నుండి సమ్మె చేయాలని కోరింది.

ఉద్యోగులు సమ్మె విరమించరు

ఉద్యోగులు పనులలో చేరాలని రాష్ట్ర గవర్నర్ చేసిన విజ్ఞప్తిపై కర్నూలు జిల్లా సంయుక్త కార్యవరణ మండలి సమావేశకర్త శ్రీ కాశీ విశ్వనాథం వ్యాఖ్యానిస్తూ సమ్మెను విచ్ఛిన్నం చేయాలని గవర్నర్ ప్రయత్నిస్తున్నారని, ఉద్యోగుల నాయకులు ఆదేశించనిదే ఉద్యోగులు సమ్మె విరమించబోరని స్పష్టం చేశారు. (స్వ.వి.)

— — :o:— —

ముసునూరులో స్వచ్ఛంద వైద్య శిబిరం

ముసునూరు, మార్చి 5: కృష్ణాజిల్లాముసునూరు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రసిబ్బంది యీవారమంతి సమ్మెలో పాల్గొనడంవల్ల గ్రామప్రజల ఆధ్వర్యంలో ఉచిత స్వచ్ఛంద వైద్యశిబిరము ఏర్పాటుచేయబడినది. గ్రామ సహకారసంఘం అధ్యక్షులు శ్రీ తుమ్మల వెంకటేశ్వరచౌదరి, సర్పంచి శ్రీ దాసరి వెంకటసుబ్బయ్యగారు, సూపర్‌వైజర్ శ్రీ కె. వి. భాస్కరరావుగార్ల సహకారంతో స్థానిక పంచాయితీ ఆఫీసులో ఇది ఏర్పాటు చేయబడినది. శిబిరమునకు డాక్టర్ సి. కోటేశ్వరరావు ప్రారంభోత్సవం చేశారు. ఈ శిబిరములో డాక్టర్ డి. యోగానంద్, డాక్టర్ డి. రామారావు, శ్రీ కె. సత్యనారాయణ, శ్రీ జె. వి. రత్నమాచార్యులు తదితరులు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారు.

ఢిల్లీ చర్చలు: 'ఆంధ్ర సేన' సమర్థించదు

మద్రాసు, మార్చి 5: శ్రీ బి. వి. సుబ్బారెడ్డి వైఖరిని ఆంధ్రసేన సమర్థిస్తున్నట్లుగా హైదరాబాద్ నుండి ఆంధ్ర సేన కేంద్రకార్యవర్గ సలహాదారు సభ్యుడు శ్రీ యం. జి. కృష్ణారెడ్డిగారు యిచ్చిన ప్రకటనతో ఆంధ్రసేన కేంద్ర కార్యవర్గమునకు సంబంధములేదు. బహుశా అది ఆయన వ్యక్తిగత అభిప్రాయము అయివుండవచ్చు. నెల్లూరులో ఈ నెల 3వ తారీకున జరిగిన కార్యవర్గ సమావేశమునకు ఆయన హాజరు కాలేదు. నెల్లూరులోని తీర్మానాలను ఇది వరకే పత్రికలకు విడుదల చెయ్యడం జరిగినది. ఎట్టి పరిస్థితులలోను "సూత్రప్రాయంగా ప్రధాని అంగీకరించనిదే, చర్చలు జరుపరాదన్న" ఆంధ్రసేన విధానంలోమార్పు లేదు.

కొంతమంది స్వార్థపరులు విశాఖపట్నంలోనూ, యితరచోట్ల ఆంధ్రసేనపై చేయు విషప్రచారమును నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాము అని ఆంధ్ర సేన అధ్యక్షులు శ్రీ మాదల జానకిరాం ఒక ప్రకటన చేశారు.

—— :o:——

నాటక రచన పోటీ

'చైతన్య భారతి' ప్రకటన

విజయవాడ, మార్చి 5: నాటక రచన పోటీ నిర్వహించాలని, ఉత్తమ రచనకు రు.500 నగదుబహుమతి ఇవ్వాలని "చైతన్య భారతి" కార్యవర్గం నిన్న ఇక్కడ జరిపిన సమావేశంలో నిర్ణయించింది.

రచనలు చేరవలసిన తుది గడువు జూన్ 15. ఉత్తమమైనదిగా నిర్ణయించబడిన నాటకాన్ని ప్రచురించే బాధ్యతను ఈ సంస్థ స్వీకరిస్తుందని సంస్థ కార్యదర్శి శ్రీ జి. దినకరరావు ఒక ప్రకటనలో తెలియజేశారు.

—— :o:——

ఆడిటర్ల సభ

విజయవాడ, మార్చి 5: ఆంధ్ర—తెలంగాణా ఆడిటర్ల సర్వసభ్య సమావేశం ఈ నెల 7వ తేదీ ఉదయం 10. గంటలకు విజయవాడ గాంధినగరంలోని బ్రహ్మయ్య అండ్ కంపెనీ ఆవరణలో జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ విభజనకు సంబంధించిన భవిష్యత్కార్యక్రమాన్ని గురించి ఈ సభలో చర్చిస్తారు.

(8 వ కాలం తరువాయి)

అన్నారు:—

"ఇటీవల ఆంధ్ర నాయకులు పరస్పర నిందారోపణలు గావిస్తూ చేస్తున్న ప్రకటనలు, ఉద్యమం పేరుతో వెలిసిన అసంఖ్యాక సేనలు, సంఘాలు,సమితులు "ఆంధ్రుల బహు నాయకత్వానికి చివ్వాలి". ఆంధ్రుల దుస్థితికి ఆంధ్ర నాయకుల అనైక్యతే ప్రధాన కారణం.

ఆంధ్ర ఉద్యమ నిర్వహణకు ఒక మహోన్నత నాయకుణ్ణి ఎన్నుకుని ఆయన ఆజ్ఞలను మనం పాటించకపోతే ఆంధ్ర ఉద్యమం విఫలం కావడం తథ్యం. ప్రజలు చేస్తున్న అనుపమ త్యాగాలు కూడా వృథాకావడం తథ్యం. ఉద్యమంలో ప్రవేశించే ముందు తను విరమించిన పదవి దృష్ట్యా ఆంధ్ర ఉద్యమ ఏకైక నాయకునిగా ఎన్నిక కావడానికి శ్రీ బి.వి. సుబ్బారెడ్డిగారు అన్నివిధాలా అర్హులు".

వేర్పాటు కాంగ్రెసు వాదుల ఢిల్లీ యాత్ర శుభసూచకం

—శ్రీ పి. వి. ప్రకటన

హైదరాబాద్, మార్చి 5: ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధితో సంభాషణలు జరపడానికి ఆంధ్ర వేర్పాటు నాయకులు ఢిల్లీ వెళ్ళడానికి సుముఖత వెల్లడించడం, ఉభయ ప్రాంతాల వారికి ఆమోదకరమైన పరిష్కారం కనుగొనడానికి శుభసూచకమని మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు అన్నారు.

రాష్ట్ర సమైక్యతకు మద్దతుగా పౌరులు, ముస్లింలు, వెనుకబడిన తరగతులు, గిరిజన సంఘంవారు కందిగల్‌లో నేడు ఏర్పాటు చేసిన సదస్సుకు శ్రీ పి. వి. ప్రారంభోత్సవం చేస్తూ పై విధంగా చెప్పారు.

భారతీయ దళితవర్గాల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ జె. హెచ్. కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు.

పన్నేండేళ్ళనాటికి రాష్ట్రంలో పూర్తి ప్రశాంతత నెలకొనగలదని, రాష్ట్ర విభజన పేరుతో పేదవర్గాలను మభ్యపెడుతున్నవారి ప్రయత్నాలు నోడిపోగలవని శ్రీ పి. వి.అన్నారు.

కొంతమంది స్వార్థపరులైన రాజకీయ నాయకులు, ఇతర స్వార్థపరవర్గాలవారు ఆంధ్ర, తెలంగాణాలు విడిపోతేనే పైవారిటీల, బలహీనవర్గాల హక్కులు రక్షించబడతాయని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఈ ప్రచారానికి ఎవరూ మోసపోరాదని ఆయన హెచ్చరించారు.

కాంగ్రెసు పార్టీ అధికారంలో వుంటే ఎలాంటి పరిస్థితిలోనైనా సరే వెనుకబడిన వర్గాల హక్కులు రక్షించబడతాయనిఆయన చెప్పారు.

ప్రధానమంత్రి పరిష్కరించాలని నిశ్చయించిన నిజమైన సమస్యల గురించి ప్రజలఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలని శ్రీ పి. వి. నరసింహారావు విజ్ఞప్తి చేశారు.

1969 లో తెలంగాణాలో జరిగిన ఉద్యమానికి పట్టినగతే ప్రస్తుతం జరుగుతున్న ఉద్యమానికి కూడా పడుతుందని, ప్రజల నిజమైన సమస్యలకు రాష్ట్ర విభజన పరిష్కారం కాదన్న ఉద్దేశంతోనే ప్రధాన మంత్రి విభజనకు లంగీకరించలేదనిఆయన అన్నారు.

గత సాధారణ ఎన్నికలలో ప్రధానవిధానాలకు బలపరచిన కాంగ్రెసువాదులు పొందరు ఈనాడు ఆమెను నిందిస్తూ, వేర్పాటువాదులతోచేతులు కలపడం గర్హనీయమని శ్రీ పి. వి. అన్నారు.

కొంతమంది వేర్పాటువాద నాయకులు వ్యక్తులపై విమర్శలు చేయడం పాసిస్టు పద్ధతి అని ఆయన గర్హిస్తూ, ఈ పద్ధతిని వారు విడనాడాలని కోరారు.

మాజీ మంత్రి శ్రీ పి. నరసారెడ్డి మాట్లాడుతూ, 'వేర్పాటు' అనే ఆత్మహత్యా సదృశమైన విధానాన్ని వేర్పాటువాదులు విడనాడాలని, వేర్పాటు అనేది సామాన్య ప్రజల ప్రయోజనాలకు వ్యతిరేకమని అన్నారు.

మాజీ మంత్రి శ్రీ కె. ప్రభాకరరెడ్డి ప్రధాని అభ్యుదయ విధానాలను ప్రచారంచేశారు.

వేర్పాటువాదులు ప్రచారాన్ని వ్యతిరేకించాలని మాజీ మంత్రి శ్రీ ఎస్. ఆర్. శ్యామ్‌రావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

రబీపైర్లను రక్షించవలసిన ఆవశ్యకత

శ్రీ పిడతల రంగారెడ్డి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 4: రబీ పండలను పైర్లు వాడం కాకుండా రక్షించటానికి తక్షణ చర్యలు తీసుకోవటం అవసరమనీ, ఇప్పటికే అనావృష్టి వలన ఇటీవల సంక్షోభం వలన దిక్కులకు గురైన గ్రామాల ప్రజల కడగండ్లను తొలగించటం అవసరమనీ, రాష్ట్రశాసనసభ్య సభాపతి శ్రీ పిడతల రంగారెడ్డి కర్నూలు, ఒంగోలు, గుంటూరు జిల్లాలలో పర్యటించివచ్చిన పిదప పేర్కొన్నారు.

గ్రామాలలో స్థితి చురుకుగా వున్నది. రైతులు ఎరువులను తక్కావీబుణాలను సంపాదించలేకపోతున్నారు.

వ్యవసాయావసరాలకు రోజుకు నాలుగు గంటలు సప్లయి చేస్తామన్న విద్యుచ్ఛక్తి ఏ సమయంలో సప్లయి చేయబడుతుందో తెలియక పొలాలలో పడిగాపులు పడి, ఆశాభంగం, నిరుత్సాహం చెందుతున్నామని పలువురు రైతులు తమతో చెప్పినట్లు శ్రీ రంగారెడ్డి తెలియ జేశారు.

ఏప్రిల్‌దాకా, వ్యవసాయ అవసరాలకు, మిగతా అవసరాలకు సప్లయి తగ్గించి అయినా విద్యుచ్ఛక్తిని ఎక్కువ సేపు సరఫరా చేయాలని కూడా తాము విజ్ఞప్తి చేస్తున్నామని శ్రీ రంగారెడ్డి పేర్కొన్నారు. ఆందోళన వలన, ఉద్యోగుల సమ్మెవలన కేటాయించిన నిధులు కూడా సంపీణీ చేయుట సాధ్యం కాలేదు. కేంద్రసహాయం అందుబాటు కాక అడ్డుపడివున్నది.

నీళ్ళులేక ఇరిగేషనంట దెబ్బతినగా, విద్యుచ్ఛక్తిలేక రబీపంట పాడయిపోయే ప్రమాదం ఏర్పడట

శాసనసభను రద్దుపరచి కొత్తగా ఎన్నికలు జరపాలి

విజయవాడలో వివిధ సంస్థల ప్రతినిధుల సమావేశం తీర్మానం

విజయవాడ, మార్చి 5: వెంటనే ఆంధ్ర ప్రదేశ్ శాసనసభను రద్దుపరచి తిరిగి ఎన్నికలు జరుపాలని ప్రత్యేకఆంధ్ర రాష్ట్ర ఉద్యమాన్ని సాగిస్తున్న వివిధ సంస్థల వారు నిన్నిక్కడ కోరారు. ఈ సంస్థల ప్రతినిధుల సమావేశం నిన్నిక్కడ జరిగింది.

విజయవాడ వ్యాయవాద సంఘం, విజయవాడ వైద్య సంఘం వారి సంయుక్త ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. వాలుగు వేలుబుగా సాగుతున్న ప్రత్యేక ఆంధ్ర ఉద్యమ కారణంగా ఆంధ్ర ప్రాంతంలో ప్రభుత్వం పరిపాలన స్తంభించిపోయిందని ఒక తీర్మానంలో పేర్కొన్నారు.

మార్చి 10 వ తేదీ లోపుగా ఆంధ్ర ప్రాంతంకు చెందిన పార్టీలను కోరే పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు రాజీనామా చేయాలని కూడా తీర్మానించారు.

మంత్రివర్గంనుండి రాజీనామా చేసిన మాజీ ఆంధ్ర మంత్రులు, శాసన సభ్యులు కేంద్రంతో సంప్రదింపులు జరుపడానికి ఢిల్లీకి వెళ్లడాన్ని సమావేశం వారు ఖండించారు. వీరు అలా ఢిల్లీకి వెళ్లడం ఎక్కువ మంది ప్రజాభిప్రాయానికి విరుద్ధమని, లోగడ వారు (ఆ మాజీ మంత్రులు) చేసిన ప్రకటనలకు విరుద్ధమని పేర్కొన్నారు.

డిటెన్యూలనందరిని విడుదల చేయాలని ప్రత్యేక ఆంధ్ర ఆందోళనకారులు పై దాఖలు చేసిన కేసులన్నిటిని ఉపసంహరించాలని సమావేశం వారు కోరారు.

పోలీసు అత్యాచారాలకు గురయిన వారికి నష్టపరిహారం చెల్లించాలని న్యాయవాదులకు విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదులు దాఖలు చేయవలసిందిగా కోరారు.

సత్వరమే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధనకు జై–ఆంధ్ర అనే కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటుకు త్వరలోనే మరొకసదస్సు జరుపాలని కూడా నిర్ణయించారు.

అత్యవసర వస్తువుల బ్లాక్‌మార్కెట్ గానిస్తున్న వర్తకుల వైఖరి పట్ల వైద్య సంఘం ఆగ్రహం వ్యక్తపరిచి పట్లు తెలుస్తున్నది. అలాంటిసంఘవిద్రోహ చర్యలను అరికట్టడానికి అవసరమైన చర్య లను తీసుకోవాలని సమావేశం వారు నిర్ణయించారు.

వైద్య ఉద్యోగుల దృఢసంకల్పం

గుంటూరు, మార్చి 5: తగు హామీలు కల్పిస్తే వైద్య ఉద్యోగులు ఏమంలో చేరగలరని వైద్య ఉద్యోగుల సంఘ ప్రధాన కార్యదర్శి ప్రకటించారు. అసలు ఈ సంఘ సభ్యులెవ్వరూ ప్రభుత్వోద్యోగులు చేయుచున్న సమ్మెలో చేరలేదు. ఈ సంఘములో ఎక్కువగా సభ్యులైన వారు వాల్గొన తరగతి వారే. వాస్తవాన్ని విరుద్ధంగా ప్రకటించి ఉద్యోగులందరూ హామీలిస్తే విధులకు హాజరు కాగలరని అందరిని గురించి ప్రకటించటం హాస్యాస్పదంగా ఉన్నది. ఆంధ్ర ప్రాంతంలో ఉన్న ఫార్మసిస్టులు, రేడియోగ్రాఫర్లు, లేబొరేటరీ టెక్నీషియన్లు, దియేటరు అసిస్టెంట్లు తదితరులు కొందరు వాల్గొన తరగతి సిబ్బంది ఉద్యోగుల కార్యాచరణ సమితి నిర్ణయంలో సమ్మె చేస్తున్నారు. ఇక ముందు కూడ వీరి కార్యక్రమం కార్యాచరణసమితి నిర్ణయానుసారం ఉంటుంది. అంతేకాని వైద్య ఉద్యోగులు తమ విధులకు హాజరుకారు అని. రాష్ట్ర ఫార్మశిస్టుల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వాశిరెడ్డి రామారావు తెలియ జేస్తున్నారు.

చర్చలు జరపడం సమంజసంకాదు

గుంటూరు, మార్చి 5: జై ఆంధ్రానేత ఉపాధ్యక్షులు, ఆంధ్రానేత విజయవాడ వారు, రాజకీయ నాయకులతో పాత్తు లేని విద్యార్థులు, ఎన్.జి.ఒ.లు మేధావులు, ఒక నిర్దిష్ట కార్యక్రమానికి కట్టుబడి పుంటామన్న నిర్ణయాన్ని బలపరుస్తూ పెరాన్‌లు జరుపుచు జైళ్లు నింపాలని అన్నారు. శ్రీ వి. వి. చర్చలను ఖండిస్తూ కేంద్రం ఆడే చదరంగంలో పాచికలై అప్రదిష్ట తెచ్చుకోకూడదని, ప్రజలు హర్షించని అన్నారు. రాజ్యాంగ ప్రతిష్టంభనచేసి ఎన్నికలు వచ్చేట్లు చూడాలని, అప్పుడే మన కోర్కెలు నెరవేరుతాయని కూడా పేర్కొన్నారు.

విద్యార్థి నాయకులు శ్రీ జి. కృష్ణ, జి. సత్యనారాయణ, డి. సి. హెచ్. కళాధర్, ఆర్. సి. కృష్ణమూర్తి, సి.హెచ్. భాను ప్రసాద్ సంయుక్త ప్రకటనలో ఉద్యమం అణగిపోయినదని దురభిప్రాయ పడవద్దని అన్నారు. శ్రీ సుబ్బారెడ్డి, శ్రీమతి ఇందిరా గాంధి సమస్య పరిష్కరించకపోతే విద్యార్థులే ఉద్యమాన్ని పోరాటంగా మారుస్తారని అన్నారు. (స్వ.వి)

వ్యవసాయ అసిస్టెంటుల సమ్మె కొనసాగింపు

గుంటూరు, మార్చి 5: ఆంధ్రప్రాంతంలోని వ్యవసాయ అసిస్టెంట్లు సమ్మె కొనసాగించుటకు నిర్ణయించారు. ఎన్.జి.ఒ.లతో పాటు డిశంబరు 7వ తేదీ నుండి వీరు సమ్మె సాగిస్తున్నారు.

సమ్మె పరిస్థితిని సమీక్షించడానికి మార్చి 9వ తేదీ ఉదయం గుంటూరులో మునిసిపల్ అతిథిగృహములో సమావేశమవుతారు.

(8 వ కాలం తరువాయి)

రత్నం, ఎన్. రాయన్న, కె. సుబ్బారెడ్డి, ప్రభృతులు ప్రసంగించారు.

గుంటూరు పట్టు గ్రాడ్యుయేట్లు నిన్న పూలేగింపు అనంతరం తాము పనులు చేసిన, రు 500లు గండ్ పార్కు బహిరంగ సభలో చాలుగురు తరగతి ఉద్యోగులు 20 మందికి రు.25లు చొప్పున సహాయంగా ఇచ్చారు.

శ్రీ నాదాయగారి సభకు అధ్యక్షతవహించారు. సర్వశ్రీ గోపాలకృష్ణమూర్తి, పి.ప్రేమ్ చంద్, డి. జి. ప్రసాద్ ప్రభృతులు ప్రసంగించారు. (స్వ. వి)

ఉద్యమాన్ని బలహీనపరచే ప్రకటనలు చేయవద్దు

గుంటూరు, మార్చి 5: విద్యార్థి నాయకులు శ్రీ డి. సి. హెచ్. కళాధర్, ఎ. ప్రభాకర రావు సంయుక్త ప్రకటనలో శ్రీయుతులు గౌతులచ్చన్న, సి.వి.కె. రావులు ఉద్యమమును బలహీనపరచు ప్రకటనలు చేయవద్దని ప్రస్తుతం నిమర్యాదాత్మక ప్రకటనలు ఉద్యమమునకు ఉపయోగపడవని అన్నారు. (స్వ.వి)

ప్రదేశ్ క్రీడామండలిలో డి. ఎ., టి. ఎ. ల కోసం లక్షల ఖర్చు

గుంటూరు జిల్లా క్రికెట్ సంఘం ఆరోపణ

గుంటూరు, మార్చి 5 : గుంటూరుజిల్లా క్రికెట్ సంఘం కార్యవర్గము ఈ మధ్య ఇక్కడ సమావేశమై క్రింది తీర్మానాలు చేసింది:—

ప్రత్యేకాంధ్ర రాష్ట్రం కోసం అనువులు బాసినవారికి ముఖ్యంగా పర్యవసాన క్రికెట్ ఆటగాడు ఎ. శాయిబాబాకు కార్యవర్గం జోహార్లర్పించింది.

ఆంధ్రప్రదేశ్ క్రీడామండలి ఏర్పాటయిన నాటినుంచి గుంటూరుజిల్లాలో క్రీడలు, ముఖ్యంగా క్రికెట్ అభివృద్ధి ఏమీ చేయలేదని, క్రీడారంగంలో సంబంధాలు లేని వారికి క్రీడా కార్యకలాపాల బాధ్యతను అప్పగించినదని కార్యవర్గం పేర్కొన్నది. కార్యనిర్వాహకుల దూరి భత్యాల కోసం డి. ఏ. కోసం, ఇతర ఖర్చుల కోసం లక్షలాది రూపాయలను ఖర్చుపెడుతున్నారని క్రీడా మండలిలోదీనికాలంగతఏడాదిమధ్యగిసినప్పటికీ ఇప్పటికీ అనవసరమైన ఖర్చు జరుగుతోందని కార్యవర్గం అభిప్రాయపడింది. తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాలలో నిర్వహణ ఖర్చు చాలా తక్కువగా జరుగుతోందని, మీగతా సొమ్ము ఆటల అభివృద్ధికి వినియోగిస్తున్నారని, మనరాష్ట్రంలో కూడా అలాగే చేయాలని కార్యవర్గము సూచించింది. క్రీడా మండలిలో క్రీడారాలులే నియమించాలని, క్రీడాకారులను శిక్షణ కోసం పాటియాలా పంపించాలని కూడా కార్యవర్గము కోరింది.

వికాఖపట్నం శృంగవరపుకోట తాలూకా మోటారు వెహికల్స్ ఆపరేటర్స్ ప్రత్యేకాంధ్రరాష్ట్ర ఉద్యమ సందర్భంలో 4 రోజుల నిరవధిక సమ్మె చేసిన పిదప ప్రదర్శనం.

ప్రధాని చేసే ప్రతిపాదనలు అరమరికలు లేకుండా పరిశీలన: బి.వి.కి రాష్ట్రపతి సలహా

శ్రీమతి గాంధితో జరిపే చర్చలపై ఎం. పి. లతో సుబ్బారెడ్డి సమాలోచన

న్యూఢిల్లీ, మార్చి 5 : ఆంధ్ర పార్టేటు వాది కాంగ్రెసు నాయకుడు శ్రీ బి.వి.సుబ్బారెడ్డి నిన్న రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని కలుసుకున్నారు. ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధితో నేడు తాము జరుపనున్న సమావేశం సందర్భంగా ఆంధ్రకు చెందిన కాంగ్రెసు ఎం. పి. లతో సమాలోచనలు జరిపారు.

పార్టేటు వాదాన్ని ప్రధానమంత్రికి వివరించి, ఆమె చేసే ప్రతిపాదనలను "ఎలాంటి అరమరికలు లేని మనస్సుతో రాజనీతివేత్తలా" పరిశీలించవలసిందని శ్రీ గిరి తమకు సలహా ఇచ్చారని శ్రీ సుబ్బారెడ్డి నిన్న రాత్రి పత్రికా విలేకరులకు చెప్పారు.

శ్రీ సుబ్బారెడ్డి ఆంధ్ర ఎం. పి.ల నూతన నేత కోరారు. "ఆంధ్రలో వాస్తవ పరిస్థితిని గూర్చి మీ సందేహాలను శ్రీమతి గాంధికి తెల్పండి" అని వారు ఆయనకు చెప్పారు.

విటల్‌భాయ్‌పటేల్ హౌస్‌లో నిన్న సాయంత్రం జరిగిన సమావేశానికి పార్టేటువాదులైన దాదాపు 18 మంది ఎం.పి.లు హాజరయారు. సమైక్యతా వాదులుగా భావించబడుతున్న డా. కె. ఎల్. రావు, శ్రీ ఎం. నాగేశ్వరరావు కూడా హాజరైనారు.

సమైక్యతా వాదులు నిన్న సాయంత్రం విడిగా సమావేశం కావాలని తలపెట్టారు. ఆ సమావేశానికి హాజరు కావడానికి పార్టేటు వాదులు కూడా సుముఖత తెల్పారు.

శ్రీ సుబ్బారెడ్డి నిన్న ఉదయం ప్రధాన మంత్రిని కలుసుకొనగలరని భావిస్తున్నారు.

రాష్ట్రపతి మలేసియా వెడుతూ కలకత్తా రాక

కలకత్తా, మార్చి 5 : మలేసియాలో వాలుగు రోజులపాటు అధికార పోదాలో పర్యటించేందుకు కౌలాలంపూర్ వెడుతూ రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నిన్న సాయంత్రం ఢిల్లీ నుంచి ఇక్కడకు వచ్చారు.

రాష్ట్రపతి వెంట ఆయన సతీమణి శ్రీమతి సరస్వతీబాయ్, కుమారుడు శ్రీ శంకరగిరి, సరభరాలశాఖ సహాయ మంత్రి శ్రీమతి నవాజుఖాన్ ఉన్నారు.

డమ్‌డమ్ విమానాశ్రయంలో శ్రీ గిరికి రాష్ట్రగవర్నర్ శ్రీ ధవాన్ ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకరరాయ్, ఆయన మంత్రి వర్గ సహచరులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉన్నతాధికారులు స్వాగతం చెప్పారు.

రాష్ట్రపతి నేటి ఉదయం కౌలాలంపూర్‌కు బయలుదేరి వెడతారు.

కాకినాడలో లెక్చరర్ల నిరాహారదీక్షలు

కాకినాడ, మార్చి 5 : ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధనోద్యమంలో భాగంగా స్థానిక కళాశాలల సంయుక్త కార్యచరణ సమితి ఆధ్వర్యాన నిరాహార దీక్షలు సాగుతున్నాయి. ఫిబ్రవరి 21వ తేదీన జరిగిన నిరాహార దీక్షలో శ్రీయుతులు పి. సీతాదేవి, కె. ఎం. మంజులాదేవి, కె. స్వరాజ్యలక్ష్మి, ఎస్. లలితాదేవి, కుమారి పి. పాప, 22వ తేదీన జరిగిన నిరాహార దీక్షలో శ్రీయుతులు కె. మూర్తయ్య, జి. ఇ. ఎస్. రాజశేఖరం, ఎ. శాంతారాం, పై. నరసింహం, కె. ఎస్. విశ్వనాథం, 23వ తేదీన శ్రీయుతులు ఎ. వి. కృష్ణారావు, పి. నరసింహారావు, ఎస్. సుబ్రహ్మణ్యరావు, టి. సత్యనారాయణ, ఎ. కామేశ్వరరావు, 24వ తేదీన శ్రీయుతులు వి. కృష్ణారావు, పి. వి. సత్యనారాయణమూర్తి, వి. ఎ. రాఘవేంద్ర మూర్తి, జి. సత్యనారాయణ, ఎస్. వి. ఆర్. జోగారావు, 25వ తేదీన శ్రీయుతులు జి. నారాయణ, పి. లింగారెడ్డి, సయ్యద్ గౌస్, ఎం. ఎస్. రహమాన్, ఎ. వి. వి. నరసింహ మూర్తి, 26వ తేదీన శ్రీయుతులు పై. డబ్ల్యు. ఎం. రాజు, ఆర్. వి. సోమయాజులు, పి. కె. పి. బాబ్జీ, పి. సూర్యనారాయణమూర్తి, కె. గోపాలకృష్ణ, 27వ తేదీన కుమారి జి. శేషారత్నం, శ్రీయుతులు కె. ఎస్. రామారావు, జె. ఎస్. ఆర్. శర్మ, కుమారి పి. పద్మావతి, 28వ తేదీన శ్రీయుతులు పి. నారాయణమూర్తి, కె. పి. బాబూరావు, ఎ. ప్రసాదరావు, మార్చి 1వ తేదీన శ్రీయుతులు వి. వి. ఎస్. రాజు, అడ్డేపల్లి రామమోహనరావు, ఎం. వి. సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

అప్పటికి 15 రోజులుగా నిరాహారదీక్షలు జరుగుతున్నాయి.

పొట్టి శ్రీరాములు స్మారక శిబిరంలో జరిగిన సామూహికనిరాహారదీక్షలుసాగాయి. శ్రీ ఎం. వి.శాస్త్రి, శ్రీ పోతులసీతారామయ్య, శ్రీమతి పటాపాటి లక్ష్మీబాయి ప్రభృతులు, కొంత మంది బాలబాలికలు ఈ నిరాహారదీక్షలో పాల్గొన్నారు.

చర్చలు ఫలప్రదం కావాలి

హరిజన, గిరిజన క్రైస్తవ కాం గ్రెసు ఆకాంక్ష

విజయవాడ, మార్చి 5 : కె. ఎల్. రావు నగర్‌లో హరిజన, గిరిజన, క్రైస్తవకాంగ్రెస్ కార్యకర్తల సమావేశము శ్రీ మత్తి గోపయ్య అధ్యక్షతన జరిగింది. పేదల ఆర్థికసాంఘిక, విద్యా, వైద్య సదుపాయముల కొరకుప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వాన అమలు జరుపు అనేక అభివృద్ధి పథకాలను బలపరుస్తూ తీర్మానించారు.

భూసంస్కరణలు, పట్టణ ఆస్తుల పరిమితుల సంస్కరణలు సత్వరము అమలు జరిపి, పేదరికమును రూపుమాపవలసినదిగా కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో చెలరేగిన ఆందోళనలను నిరసించవేయడానికి, ఏజాతీయ నాయకుల పిలుపునందుకుని ఢిల్లీ వెళ్లిన శ్రీ బి.వి. సుబ్బారెడ్డిని అభినందిస్తూ, వారి చర్చలు ఫలప్రదమై శాంతియుత వాతావరణంఏర్పడటానికి వీలుగా కాంగ్రెసు కార్యకర్తలు కృషి చేయవలసినదిగా కోరారు. కార్యదర్శి శ్రీ జి. జోనాతాను వందన సమర్పణ గావించారు.

—o:o—

రైల్వేలలో నేరాల నిరోధానికి చర్యలు

ఈ 21 వ బదు రాష్ట్రాల హోంమంత్రుల చర్చ

న్యూఢిల్లీ, మార్చి 5 : ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్, అస్సాం, ఒరిస్సా రాష్ట్రాలలో రైల్వేలలో జరుగుతున్న నేరాలను నిరోధించే చర్యలను పరిశీలించడానికి రైల్వేమంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా ఆ రాష్ట్రాల అంతరంగిక వ్యవహారాల మంత్రుల సమావేశాన్ని ఈ 21వ తేదీన ఏర్పాటు చేశారు.

గన్నవరంలో నిరాహారదీక్షలు

గన్నవరం, మార్చి 5 : స్థానిక ఆంధ్ర బాలికల ఆధ్వర్యాన మొన్న సామూహిక నిరాహారదీక్షలు జరిగాయి.

10 పిల్లలోపు బాలలు మాత్రమే యీ నిరాహారదీక్షలో పాల్గొన్నారు.

లంకా గోవర్ధనరావు, ఎ. ఉమామహేశ్వర రావు, జి. ఆనందశ్రీనివాస్, జి.కృష్ణప్రసాద్, ఎ. కృష్ణకిషోర్, శ్రీనివాస్ ప్రభృతులు పాల్గొన్నారు.

రాష్ట్రపతిపై అభిశంసన తీర్మానం తెచ్చే యోచన

ఒరిస్సాలో రాష్ట్రపతిపాలన విధింపును నిమర్శిస్తూ జనసంఘ్ కార్యదర్శి ప్రకటన

చండీఘర్, మార్చి 5: ఒరిస్సాలో రాష్ట్రపతిపాలన విధించినందుకు రాష్ట్రపతిపై అభిశంసన తీర్మానం ప్రవేశ పెట్టేవిషయం పార్లమెంటులోని ప్రతిపక్షాలు పరిశీలిస్తున్నవని జనసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీఖుందర్ సింగ్‌భండారీ నిన్న ఇక్కడ పత్రికా విలేకరులకు చెప్పారు.

రాష్ట్రపతి తను విచక్షణాధికారాన్ని పక్షపాతధోరణితో వినియోగించుకున్నారని శ్రీ భండారీ ఆరోపించారు.

అభిశంసన తీర్మాన ప్రతిపాదనకు అనుమతి పొందడానికి అవసరమైన దానికంటే హెచ్చుగానే పార్లమెంటులో ప్రతిపక్షాలకు సంఖ్యాబలం ఉన్నదని ఆయన తెల్పారు. ఈ తీర్మానాన్ని సి. పి. ఐ. వ్యతిరేకించ గలదని తాము భావిస్తున్నట్లు ఆయన చెప్పారు.

పార్టీ ఫిరాయింపులు జరుగుతాయనే భయంతో కాంగ్రెసు పార్టీ రాష్ట్రాలలో ప్రభుత్వాలను ఏర్పాటు చేయడానికి ప్రతిపక్షాలకు కాంగ్రెసు పార్టీ అవకాశం ఇవ్వడంలేదని శ్రీ భండారీ ఆరోపించారు.

శాసన సభలో మెజారిటీ కోల్పోయిన ఒక ముఖ్యమంత్రి శ్రీమతి నందినీ శతపతి సలహాపై ఒరిస్సా శాసనసభను రద్దు చేయడం కేవలం ప్రజాస్వామ్య విరుద్ధమైన చర్య అని ఆయన పేర్కొన్నారు.

ప్రగతిపార్టీ నిర్ణయం

భువనేశ్వర్, మార్చి 5 : ఒరిస్సాలో స్వతంత్ర, ఉత్కళ కాంగ్రెస్, ఇండిపెండెంట్ కాంగ్రెసు వర్గం, జార్ఖండ్ పార్టీలరాష్ట్ర ప్రాతిపదికగా ఒక పార్టీగా వ్యవహరించి వచ్చే శాసనసభ ఎన్నికలలో ఒకే జండా కింద ఒకే గుర్తుపై పోటీ చేయాలని ఒరిస్సా ప్రగతి పార్టీ కార్యాచరణ సంఘం నిన్న తాత్కాలికంగా తీర్మానించింది.

సమావేశానంతరం మాజీ ముఖ్యమంత్రి డా. హరేకృష్ణమెహతాబ్ పత్రికలవారితో ప్రసంగిస్తూ, ఒకే పార్టీగా రూపొందించడం ఎలా అన్న అంశంపై ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయన్నారు.

కార్యాచరణ సంఘం వారి నిన్న నిర్ణయం ప్రగతి పార్టీవారి మొట్టమొదటి నిర్ణయంకంటె మెరుగుగా ఉన్నదన్నారు. ఫెడరల్ పార్టీగా వ్యవహరించాలనినిన్న నిర్ణయించారురాష్ట్రంలో అనుబంధ విభాగాన్ని దానికి అనుబంధంగా రూపొందిన కేంద్రీకరణ నన్నారు.

ప్రగతి పార్టీలోని అనుబంధ పార్టీలువారి వారి ప్రత్యేక గుర్తింపును కలిగి ఉండాలని ప్రగతి పార్టీ కన్వీనర్ మాజీ మంత్రి శ్రీ బిజు పట్నాయక్ అన్నారు. వీరందరిని ఏకత్రాటి పైకి తీసుకు వచ్చే వరకు అలా వ్యవహరిస్తారు

ప్రగతి పార్టీలో వివిధ పార్టీ శాసన సభ ఎన్నికలలో పోటీ చేస్తాయని అని ప్రగతిపార్టీ అనుబంధ సంస్థలుగానే వ్యవహరిస్తాయని శ్రీ పట్నాయక్ అన్నారు.

ఒరిస్సా రాష్ట్రంలోని పరిణామాలను శ్రీ పిలూమోడి ఎం. పి. (స్వతంత్ర అభ్యర్థి)కి వివరించడానికి మార్చి ఆరవ తేదీన ఢిల్లీ వెడతారని డా. మెహతాబ్ చెప్పారు.

గుంటూరు ఎన్.జి.ఒల సహాయార్థం 35 బస్తాల బియ్యం

మహిళా మండలి కృషిఫలితం

గుంటూరు, మార్చి 5 : గుంటూరు కొత్తపేట బాలవికాస్, వనితావికాస్ మహిళా మండలి వారు కృష్ణా పిక్చర్ ప్యాలెస్‌లో "జయరంగం" సినిమా ఎన్. జి. ఒ.ల సహాయార్థం ప్రదర్శించి, రు 3000వసూలుచేసి, తద్వారా 35 బస్తాల బియ్యం సేకరించారు. పై సంఘం అధ్యక్షురాలు శ్రీమతి వడిపల్లి సుబ్బాయమ్మ నాయకత్వాన ఆ బియ్యాన్ని ఎడ్లబండ్లలో పూలేగింపుగా తీసుకువచ్చి ఎన్. జి. ఒ. హోంలో ఇచ్చారు.

శ్రీ వడిపల్లి జనసింహారావు సంతులు, పట్టణ ఎన్. జి. వో.ల సంఘం అధ్యక్షుడు శ్రీ జె. జకరయ్యకు బియ్యం అందజేశారు.

సభకు అధ్యక్షత వహించిన శ్రీ జకరయ్య తమకు సహాయంచేసిన మహిళామండలికి కృతజ్ఞత తెల్పారు. కుమారి పార్వతి కృష్ణా పిక్చర్ ప్యాలెస్ వారికి, విరాళాలసేకరణలో తోడ్పడిన వారికి కృతజ్ఞత తెల్పారు.

శ్రీమతి వడిపల్లి సుబ్బాయమ్మ కుమారి సీత సర్వశ్రీ జి. వి. రత్నయ్య, ఎన్.వెంకటు

మిగతా 2 వ కాలంలో

కర్నూలు ఉద్యోగులు పనులలో చేరడానికి సంసిద్ధత: కలెక్టర్ వెల్లడి

కర్నూలు, మార్చి 5 : కర్నూలు నుంచి ఈ నెల 1వ తేదీన సైనికదళాలను ఉపసంహరించినట్లు జిల్లాకలెక్టర్ శ్రీ టి. ఎస్. ఆర్. రావు ఆ మొన్న ఇక్కడ పత్రికలవారితో చెప్పారు.

జిల్లాలోని వివిధ ఉద్యోగుల సంఘాలవారు తమతో సంప్రదించారని, ఒకనెల వేతనం అడ్వాన్సుగా యిస్తే మూకుమ్మడిగా పనులలో చేరగలమని వారు మాట ఇచ్చారని కూడా కలెక్టర్ చెప్పారు.

తాలూకా కేంద్ర కార్యాలయాలు రెండు పోట్లనుంచి తప్ప మిగిలినచోట్ల నుంచి వచ్చిన వినోదికల ప్రోత్సాహకరంగా ఉన్నాయనీ, పనులు పరిస్థితి ఏర్పడిందనీ అన్నారు. ఈనెల 5 వ తేదీనుంచి జిల్లాలోని పాఠశాలలు, కాలేజీలు పనిచేయగలవనే తాము భావిస్తున్నామన్నారు.

కాలేజి అధ్యాపకులకు కూడా 2 నెలల జీతాలు

కృష్ణాజిల్లా కలెక్టరు ఉత్తర్వు

బందరు, మార్చి 5 : కళాశాలల అధ్యాపకులకు కూడా డిసెంబర్ జనవరి నెలల జీతాలు చెల్లించడానికి కృష్ణాజిల్లాకలెక్టరు అంగీకరించారని శాసన మండలి సభ్యుడు శ్రీ కె. కోటేశ్వరరావు తెల్పారు.

మున్సిపల్ ఉపాధ్యాయులకు కూడా రెండు నెలల జీతం అడ్వాన్సుగా ఇవ్వడానికి కలెక్టరు అంగీకరించారు.

శ్రీ కోటేశ్వరరావు ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించే పద్ధతిపై కలెక్టర్‌తోనూ, జిల్లాట్రెజరీ ఆఫీసరుతోనూ ఇతర అధికారులతోనూ చర్చలు జరిపారు.

ఎయిడెడ్ పాఠశాలలకు జనవరి, ఫిబ్రవరి నెలలకు, జిల్లా పరిషత్తుకు సమితులకు డిసెంబరు, జనవరి నెలలకు అడ్వాన్సుగా ఈ జీతాలు చెల్లిస్తారు. ప్రధానోపాధ్యాయులు కరెస్పాండెంటుల్లు ఈ నెల 5,6 తేదీలలో బందరువచ్చి వీ నెల బిల్లు ఆ నెలకు ప్రత్యేక జాతయారు చేసుకుని జీతాలు డ్రా చేసుకొనవచ్చునని శ్రీ కోటేశ్వరరావు తెల్పారు.

జిల్లాలోని అన్ని తరగతుల ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించడానికి ఉత్తర్వులిచ్చిన కలక్టరుకు శ్రీకోటేశ్వరరావుకృతజ్ఞతతెల్పారు.

విజయవాడలో ఈ 11 వరకు విద్యా సంస్థల మూసివేత

విజయవాడ, మార్చి 5 : బందరు, గుడివాడ పట్టణాలలో ఈ 6వ తేదీ వరకు, విజయవాడ పట్టణంలోనూ, పటమటబడంపాయితోనూ 11వ తేదీ వరకు జిల్లా పరిషత్తు పాఠశాలలు, ఎయిడెడ్ పాఠశాలలు, కళాశాలలు సహా అన్ని విద్యా సంస్థలు మూసివేయబడుతాయని జిల్లా కలెక్టరు నిన్న తెలియజేశారు.

"ప్రత్యేకఆంధ్రఏర్పాటు కాకపోతే కాంగ్రెస్‌కు నాశనం తప్పదు"

శ్రీ పంతం పద్మనాభం హెచ్చరిక

(ఆంధ్రపత్రికా ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 5 : ఆంధ్ర ప్రాంత ప్రజలు కోరుతున్న ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటును కేంద్ర వాయకత్వము సవాలంలో అంగీకరించనట్లయితే ఒరిస్సాలో పట్టిన గతే ఆంధ్రలో కూడా కాంగ్రెసు పార్టీకి పట్టబడుతుందని కాంగ్రెసు శాసనసభ్యుడు శ్రీ పంతం పద్మనాభం (తూర్పు గోదావరి జిల్లా) ఒక పత్రికా ప్రకటనలో హెచ్చరించారు.

జోంలో త్వరత్వరగా ప్రజలలో కాంగ్రెస్ ప్రభావం తగ్గుతున్నదని చెప్పడానికి ఒరిస్సా సంఘటన నిదర్శనమని ఆయన అన్నారు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే రాష్ట్ర విభజన చేసినట్లయితే ఆంధ్ర ప్రాంతంలో కాంగ్రెసు ఇంకా ఉండడానికి అవకాశం ఉంటుంది. లేకపోతే నామరూపాలు లేకుండా పోతుంది అని ఆయన అన్నారు.

మీ రోగ నివారణకు మందు కావాలి, మరియు మీ బలమును తిరిగి యిచ్చుటకు 'హార్లిక్స్' అవసరము.



రోగము మీ దేహములోని మాంసకృత్తులను మరియు యితర పోషక పదార్థములను తీసివేసి, మిమ్మల్ని నిర్బలముగా చేస్తుంది. ఈ నష్టములను భర్తీ చేయుటకు మరియు మీకు మళ్లీ ఆరోగ్యమును కలిగించుటకు మీకు అదనపు పోషణ అవసరము.

'హార్లిక్స్' మీకు ఆ పోషణను, జీర్ణశక్తిని పోగొట్టుకొన్న మీ కడుపు కూడ సులభముగా అరిగించుకొనే రూపములో యిస్తుంది. మీరు త్వరగా రోగమునుండి కోలుకొనుటలో, మళ్లీ రోగము రాకుండా రోగనిరోధక శక్తిని కలిగించుటలో అది మీకు సహాయపడుతుంది. 'హార్లిక్స్' విశ్రాంతినిచ్చే నిద్రను పట్టిస్తుంది.

అందువలననే ప్రపంచమంతటా డాక్టర్లు రోగము తరువాత 'హార్లిక్స్'ను సిఫార్సుచేసేరు: దాదాపు 100 ఏళ్లాయి చేస్తున్నారు.

'హార్లిక్స్'– మంచి పుష్టికరమైనది



" 'హార్లిక్స్' పుష్టిని చేకూర్చడానికి ప్రధాన సాధనం:
అది స్నాయువులను పెంపొందించే మాంసకృత్తులు, శక్తినిచ్చే పిండి పదార్థములు, ఖనిజములు మరియు విటమిన్లు త్వరగా జీర్ణమయే రూపములో నున్న మేలైన మిశ్రమము. 'హార్లిక్స్' మీ శక్తిని మీకు తిరిగి పొందుటలో సహకరించుటకు ఎక్కువ ఆరోగ్య లాభములను కలిగిస్తుంది. నేను రోజూ రెండుపాట్లు 'హార్లిక్స్'ను సిఫార్సు చేస్తాను, జబ్బులో మరియు రోగము నుండి కోలుకొంటున్నప్పుడు పోషణకు"

'హార్లిక్స్' రెక్కలువచేయుటకు ప్రెడీమాక్సు.

HL.5601

గంటల పంచాంగం

శ్రీపరీధావి సం. ఫాల్గుణ శుద్ధ విదియ
1973 మార్చి 6 మంగళవారం
శుద్ధ విదియ రా. 2-37, ఉ.భా. రా. 2-56, వర్జ్య ● వ. 12-47 ● 2-19 కు.
1973 మార్చి 7 బుధవారం
శుద్ధ తదియ రా. 12-37, చవితి రా. 1-19, వర్జ్య ● వ. 1-57 ● 3-28 కు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938—1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొనరించిన
నరవరు యప్రియమును తమ మనంబున కలుగదా
పరులకు నగు సేయకుమి
దాయణము సుమ ధర్మపథములెల్లన్
(మహాభారతము.)

శ్రీ పరీధావినామ. ఫాల్గుణ శుద్ధ విదియ
మంగళవారము

ఒరిస్సా

శ్రీమతి నందినీ శతపథి కొంత కాలంకింద ఒరిస్సా శాసన సభకి పోటీ చేసి ఘనంగా గెలిచారు; అయినప్పటికీ, ఆమె ప్రభుత్వం సుస్థిరమయినది కాదని వివిధ వ్యాఖ్యాతలు అంటూనే వచ్చారు. ఒరిస్సా రాజకీయాలలో నిలకడ అధికంగా కనిపించని వస్తువు. ప్రతిపక్షాల మంచి కొందరిని తమ వయిపుకి తెచ్చుకుని కాంగ్రెసువారు ప్రభుత్వాన్ని నిర్మించారు.

ఇటువంటి రాజకీయాలలో మంచి అనుభవం కల ప్రతిపక్ష నాయకులు ప్రధానమంత్రి అనుగ్రహం వలన కాంగ్రెసు పార్టీకి నాయకురాలు అయిన శ్రీమతి నందినీ శతపథిని పదవిమంచి దించివెయ్యటానికి నిర్విరామంగా కృషి చేస్తూనే వచ్చారు. శ్రీమతి నందినీ శతపథి రాజ్యసభనుంచి రాజీనామా చెయ్యటంచేత ఏర్పడిన కాళీకి కాంగ్రెసు పార్టీవారు శ్రీ భైరబ్ చంద్ర మొహంతిని నిలబెట్టారు. శ్రీ బిజూ పట్నాయిక్ నాయకుడుగా కల 'ప్రగతి' పక్షంవారు శ్రీ దేబానంద్‌ని నిలబెట్టారు. కాంగ్రెసు అభ్యర్థి 17 వోట్లతో వోడిపోయారు. ఉపముఖ్యమంత్రి శ్రీ నీలమణి రౌతురాయితో సహా 25 మంది ప్రగతి పార్టీకి మారటం, ఈ వోటమి శ్రీమతి శతపథి రాజీనామాకి దారితీశాయి. శ్రీమతి శతపథి రాజీనామా ఇమ్మా శాసనసభని రద్దుచేసి కొత్త విప్లికలని జరుపవలసి వదిగా గవర్నరుకి సూచించారుట.

ఆమె సూచించే వేళకి ఆమెకి శాసన సభలో మెజారిటీ ఉన్నదా లేదా అన్న ప్రశ్నకి సమాధానాన్ని బట్టి గవర్నరు నడుచుకొనాలని కొందరు అన్నారు. ఇది చాలా సూక్ష్మమయిన వాదం; అనుమానం నిరాధారం కాదు.

మొత్తంమీద శ్రీమతి శతపథికి మెజారిటీ పోయినప్పేది లెక్క—అని మరి కొందరు వాదించారు. చివరికి గవర్నరు శ్రీ జట్టీ మాజీ ముఖ్యమంత్రి సూచననే అనుసరించారు. ఒరిస్సా ఇప్పుడు రాష్ట్రపతి పాలనకింద ఉన్నది. విప్లికలు ఎప్పుడు జరిగేదీ త్వరతో నిర్ణయం అవుతుందిట. (కొత్త) కాంగ్రెస్ పార్టీ, (కుడి) కమ్యూనిస్టుపార్టీ వారు గవర్నరు చెప్పినట్లు జరిగినందుకు తమ అమోదాన్ని వెల్లడించారు. ప్రతిపక్ష పార్టీలవారు తమ నిరసనని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్‌లో శ్రీమతి గాంధీగారి పార్టీ ఘన విజయం సాధించినది. ఆమె ఆదేశం ప్రకారం ముఖ్యమంత్రి పదవికి నిర్విక అయిన వ్యక్తి ఆంధ్రప్రాంతంలో నెలరేగిన ఒక పెద్ద ఉద్యమంవలన అధికారాన్ని వదులుకొనవలసి వచ్చినది. అక్కడ రాష్ట్రపతి పాలన జరుగుతున్నది. కాని శాసనసభ రద్దు కాలేదు. ఒరిస్సాలో ప్రధానమంత్రి పార్టీ పెద్దగా గెలవలేకపోయినా ప్రతిపక్షాలలో కొందరిని మార్చించుకొని ప్రభుత్వాన్ని నిర్మించగలిగినది.

ఒరిస్సాలో కొత్త విప్లికల అవసరం వింత వున్నదో ఆంధ్రలోనూ అంత ఉన్నది. నేడు అధికారంలో ఉన్న నాయకులు ఈ అవసరాన్ని గుర్తించి తదనుగుణంగా నడుచుకునే అవకాశం తక్కువ అనిపిస్తుంది.

ఖార్టూమ్‌లో హత్యలు

పోయిన ఏడు ఒలింపిక్స్‌లో అరబ్బు తీవ్రవాదులు కొందరు క్రీడాకారులని దారుణంగా చంపివేశారు. కొన్నిరోజుల క్రితం ఒక లిబియన్ విమానాన్ని ఇస్రాయిలీ మిలిటరీ విమానాలు కూల్చివేశాయి. రెండురోజుల క్రితం సూడాన్ రాజధాని ఖార్టూమ్‌లో ఇద్దరు పాశ్చాత్య దౌత్యవర్గం వారిని అరబ్బు తీవ్రవాదులు హత్య చేశారు.

ఈ హత్యలను ప్రపంచంలో ఇంచుమించు అందరూ ఖండించారు. (రష్యా ధోరణి స్పష్టంగా తెలియటం లేదు కాని ఆ దేశంలోకూడా ఈ చర్యవలన విహ్యభావం విందరిలోనో కలిగినట్లు వార్తలు సూచిస్తున్నాయి.)

ఇస్రాయిల్ అవతరించి ఇప్పటికి కొన్ని దశాబ్దాలు అయినది. ఆ దేశం జనాభా కొన్నిలక్షలు మాత్రమే. దాని చుట్టూ ఉన్న అరబ్బురాజ్యాల జనాభా కొన్ని కోట్లు. అయినప్పటికీ, అరబ్బురాజ్యాలు ఇస్రాయిల్‌ని నాశనం చెయ్యటానికి చేస్తూ ఉన్న ప్రయత్నాలన్నీ విఫలమవుతూ వచ్చాయి. ఇస్రాయిల్ అనే దేశం నామరూపాలు లేకుండా పోవాలనేవారి వాదాలకి సమాధానం చెప్పటం కష్టం కాని పాకిస్తాన్, బంగ్లాదేశ్, పూర్వజర్మనీ, ఉత్తర దక్షిణ వియత్నామ్‌లని గుర్తించేవారు న్యాయంగానో, అన్యాయంగానో ఒక ఉనికిని సంపాదించుకున్న యూదుల దేశాన్ని రద్దు చెయ్యాలనటం నాగరికంగా కనిపించదు. ఇస్రాయిల్‌కి కూడా ఈ గోళంమీద ఉండే హక్కు ఉన్నదని అరబ్బు తీవ్రవాదులు గుర్తించేవరకూ ఖార్టూమ్‌లో జరిగినటువంటి దారుణాలు జరుగుతూనే ఉంటాయన్న అనుమానం నిరాధారం కాదు.

2

ఈ పెద్ద మనుష్యుల వ్యవహారంలోని అంశాలు ఈ కింది విధంగా ఉన్నాయి:

1. రాష్ట్రసాధారణ కేంద్ర పరిపాలనకి జరిగే కార్యాలని భిన్నప్రాంతాలవారూ తమ దామాషాలో భరించాలి. తెలంగాణాకి సంబంధించిన మిగులు ఆదాయాన్ని ఆప్రాంతం అభివృద్ధికి వినియోగించాలి. ఈ ఏర్పాటుని 5 సంవత్సరాల తరువాత సమీక్షించి, తెలంగాణా శాసన సభ్యులు కోరే పక్షంలో మరొక 5 సంవత్సరాలపాటు ఉండేట్లు చెయ్యాలి.

2. తెలంగాణా ప్రాంతంలో మద్య నిషేధాన్ని తెలంగాణా శాసన సభ్యులు నిర్ణయించే విధంగా అమలు పరచాలి.

3. తెలంగాణాలోని విద్యాసౌకర్యాలని అక్కడి విద్యార్థులకి పరిమితం చెయ్యాలి. వాటిని అభివృద్ధి చెయ్యాలి. తెలంగాణాలోని వృత్తి విద్యా సంస్థలలో ప్రవేశాలని తెలంగాణా వారికి మాత్రం పరిమితం చెయ్యాలి, లేదా రాష్ట్రం మొత్తం మీద నూటిండింట ఒక వంతు సీట్లు వారికి లభింప చెయ్యాలి. ఈ రెండింటిలో ఏది తెలంగాణాకి ఎక్కువ అనుకూలంగా ఉంటే దానిని అనుసరించాలి.

4. ఏకారణం చేతనయినా రిక్రూటింపుల్లు అనివార్యమయితే ఉభయప్రాంతాలకి తగు దామాషాలో రిక్రూటింపు చెయ్యాలి.

5. భవిష్యత్తులో ఉద్యోగ నియామకాలు రెండు ప్రాంతాల జనాభా ప్రాతిపదికపై జరగాలి.

6. తెలంగాణాలో ప్రస్తుత పరిపాలన, న్యాయస్థానాల విషయాలలో ఉర్దూకి గల స్థానాన్ని అయిదు సంవత్సరాలదాకా పొడిగించవచ్చు. అప్పుడు ప్రాంతీయ సంఘం ఈ పరిస్థితిని సమీక్షిస్తుంది. ఉద్యోగనియామకానికై తెలుగుభాషా పరిజ్ఞానాన్ని నిర్బంధం చెయ్యరాదు. అయితే గుర్తింపబడిన 2 సంవత్సరాలలోగా నిర్ణీత తెలుగు పరీక్షలో ఉత్తీర్ణులవ్వాలి.

7. ఉద్యోగకాలములోతెలంగాణాప్రాంతానికి నిర్ణీత పరిమితిలో భాగం ఉండటానికి వీలుగా ఒక విధమైన ముల్కీ నిబంధనలు, అంటే 15సంవత్సరాల నివాస యోగ్యతకుసంబంధించినవంటివికల్పించాలి.

8. తెలంగాణా ప్రాంతంలోని వ్యవసాయ భూములు అమ్మకం ప్రాంతీయ సంఘం అదుపులో ఉండాలి.

9.తెలంగాణా ప్రాంతం సర్వతోముఖాభివృద్ధికొరకు తెలంగాణాప్రాంతీయసంఘం ఒకదానిని నెలకొల్పాలి.

10. ఈ ప్రాంతీయ సంఘంలో 20 మంది సభ్యులు ఉండాలి. వీరిలో తొమ్మిది మందిని జిల్లాకి ఒక శాసన సభ్యుడే చొప్పున ఎన్నుకుంటారు. జిల్లాల సభ్యులు తమ ప్రతినిని ఎలిమినుకుంటారు. తెలంగాణా శాసన సభ్యులు కలిసి శాసన సభ లేక పార్లమెంటుకి చెందిన ఆరుగురు సభ్యులని ఎన్నుకుంటారు. తెలంగాణా సభ్యులు బయటనుంచి 5 గురు శాసన సభ్యులని ఎన్నుకుంటారు. తెలంగాణా మంత్రులందరూ ప్రాంతీయ సంఘంలో సభ్యులుగా ఉంటారు.

11. ప్రాంతీయ సంఘం చట్టబద్ధమైన వ్యవస్థగాఉంటుంది. పైనపేర్కొన్న అంశాలని, వ్యవసాయ అభివృద్ధి, నీటిపారుదల, ఇతర ప్రాజెక్టులు, సాధారణ వ్యవహారాలకి సంబంధించిన పారిశ్రామికాభివృద్ధి, తెలంగాణా ప్రాంతానికి సంబంధించి సంతవరకు ఉద్యోగనియామకాలకి చెందిన అంశాలని పరిశీలించటానికి నిర్ణయాలు చెయ్యటానికి ఈ సంఘానికి అధికారం ఉంటుంది. ప్రాంతీయ సంఘానికి రాష్ట్ర ప్రభుత్వానికి బేధాభిప్రాయాలు వచ్చినట్లయితే తుది నిర్ణయం కొరకు భారత ప్రభుత్వానికి నివేదించవచ్చు.

60 : 40

12. కాబినెట్ మంత్రులు 60:40 నిష్పత్తిలో ఉండాలి. తెలంగాణా మంత్రులలో ఒకరు సుహృద్భావ మతానికి చెందినవారు ఉంటారు.

13. ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలో ఒకదానికి చెందినవారు ముఖ్యమంత్రి అయితే రెండవ ప్రాంతానికి చెందినవారు ఉపముఖ్యమంత్రిపదవిలో ఉండాలి. అంతే కాక, (అ) ఆంతరంగిక వ్యవహారాలు, (ఆ) ఆర్థిక వ్యవహారాలు, (ఇ) ఆదాయం, (ఈ) ప్రణాళికాధికారత్వం (ఉ) వాణిజ్య, పరిశ్రమల,— ఈ శాఖలలో రెండింటిని తెలంగాణావారికి ఇవ్వాలి.

ఈ సవ్వందాన్ని ఉల్లంఘించి తెలంగాణావారు తమకి ఇష్టం వచ్చినట్లు విడిపోవటానికి శ్రీ నెహ్రూ పార్లమెంటులో అప్పుడే అన్నారు.

ఈ సవ్వందం మీద సంతకం పెట్టిన పెద్దమనుష్యులు శ్రీయుతులు—

గోపాలరెడ్డిగారు
నీలం సంజీవరెడ్డిగారు
అల్లూరి సత్యనారాయణరాజుగారు
గౌతు లచ్చన్న గారు
బూర్గుల రామకృష్ణరావు గారు
మర్రి చెన్నారెడ్డి
కె. వి. రంగారెడ్డి
జె. వి. నరసింగరావు

ఈ సవ్వందానికి చట్టస్వరూపం కల్పించటానికి 1957 లో 'పబ్లిక్ ఎంప్లాయిమెంట్ యార్క్' అనే దానిని పార్లమెంటులో ప్రవేశపెట్టారు.

అక్కడ ముల్కీ నిబంధనల విషయంలో కొంత చెప్పాలి.

1919లో నైజాము తన రాజ్యంలో అన్ని రకాల ప్రభుత్వ ఉద్యోగాలూ 'ముల్కీ' అనే చెందాలి అని శాసించాడు. 'ముల్కీ' అంటే దేశం. 'ముల్కీ' అంటే దేశస్థుడన్నమాట.

నైజాము రాజ్యం భారతదేశంలోకలిసిపోయిన తరువాత, రాజ్యాంగం వచ్చిన తరువాత ఈ ముల్కీ నిబంధనలు చెల్లుబాటు కాలేదు. రాజ్యాంగంలో ఆర్టికల్ 35 (బి) ప్రకారం అది పార్లమెంటు రద్దు చేసేదాకా చెల్లుతుంది.

1956లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడేదాకా దీనిని గురించి ఆలోచించవలసిన అవసరం రాలేదు. కాని, ఆంధ్రప్రదేశ్ అవతరించిన తరువాత (రాజధానిఒకప్పుడు నైజాము రాజ్యానికి చెందిన తెలంగాణా ప్రాంతంలో ఉంది కనుక) ఉద్యోగాలవిషయంలో భరించలేని పరిస్థితి రావచ్చునని పార్లమెంటులో 'పబ్లిక్ ఎంప్లాయిమెంట్ యార్క్' ని ప్రవేశపెట్టారు. ఈ చట్టం ద్వారా ముల్కీ క్లిష్టలని రద్దు చేసి, వాటి స్థానంలో తెలంగాణా ప్రాంతంలో ఉండే వారికి కొన్ని సంరక్షణలు ఇచ్చే అంశాలని కల్పించటం జరిగింది. తెలంగాణా ప్రాంతంలో 15 సంవత్సరాల నివాసం, అక్కడివారికి మొదట వంటి ఉద్యోగాలు—అవి రెండూ 'పబ్లిక్ ఎంప్లాయిమెంట్ యార్క్' ప్రధానాంశాలు. ఈ చట్టం అమలులోకి రావడానికి కొంతకాలం పట్టింది. చివరికి 21.3.1959 నుంచి అమలులోకి వచ్చింది.

ఇది నుండి (5 సంవత్సరాలదాకా అమలులో ఉంటుందన్నారు. తరువాత (15) ఏళ్ళ బాట ఉంటుందన్నారు. ఈ కేంద్రచట్టం ప్రకారం రాష్ట్రాలు ఉద్యోగాలదాకా నివాసరీతి పని చేస్తుంది.

నీలం నుంచి కాసు

ఆంధ్రప్రదేశ్ మొదటి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారిని సుప్రీమ్ కోర్టువారు కొన్ని బస్సురూట్ల జాతీయం గురించి విమర్శించారు. దాని ఫలితంగా అయన రాజీనామా ఇవ్వవలసి వచ్చింది. అయనతరువాత కొంతకాలం కీ. శే. దామోదరం సంజీవయ్యగారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. అయనని పదవినుంచి దించివేసి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు ముఖ్యమంత్రి అయ్యారు. వీరి హయాములోనే ఆంధ్ర, తెలంగాణా విభేదాలు బాగా బయట పడిపోయాయి. శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు తమ పదవిని నిలుపుకొనటానికి తెలంగాణా వారి అవారు ఏమి అడిగితే అవి ఇచ్చారు. వారి వరాలు ఆంధ్రుల పాలిటి శాపాలుగా మారిపోయాయి. ఇప్పుడు దానంతటిని గురించి ఆలోచిస్తే నిజంగా జరిగిందా ?' అనిపిస్తుంది.

(ఇంకా వుంది)

శుక్రవారంనాడు ఢిల్లీకి వచ్చిన ఆంధ్ర కాంగ్రెస్ నాయకులు సర్వశ్రీ కృష్ణ మూర్తినాయుడు, బి. వి. సుబ్బారెడ్డి, కె. గోపాలనాయుడు, పి. బసిరెడ్డి.

ఆంధ్ర దర్శిని
రచన
శివాజి-వాసు

ఇందిరమ్మా, నిదురలెమ్మా

ఇందిరమ్మా నిదురలెమ్మా
ముందుగాసే మేలు కొమ్మా
ఎందుకయిన ముందిదమ్మా
ఇందిరమ్మా నిదురలెమ్మా

స్వేచ్ఛకోసం బంగ్లదేశ చావుబతుకుల
అన్యాయపై తే,
సాహసించి సాయపడ్డావ్ శాంతిపక్షి
చరితకెక్కావ్!

రుధిరధారల ధరణి అంధ్ర రూపుదాల్చెను
క్షుద్ర భూమిగ
బధిరవైతివి ఇందిరమ్మా! పెదవిపిడవవు
ఎందుకమ్మా?

కుమారి కె. విజయలక్ష్మి,
కళారాధన,
16.ఎ, తిలక్ స్ట్రీట్,
టి.నగర్, మదరాసు.—

ఆంధ్రప్రాంతపు కేంద్ర మంత్రులకు విజ్ఞప్తి

అయ్యా! ఆంధ్రప్రాంతములోని ప్రజలు ఆనాడు పడ్డ కష్టాలకు గురి యగుచుండుట ఆంధ్రప్రాంతము తరపున మంత్రులుగా నున్నవారికి ఏమైక్యవాదులనే పార్లమెంటు సభ్యులకు తెలియనిదికాదు. ఇప్పటి ప్రజల కష్టాలను గమనించి పదవుల కోసమ ప్రధానమంత్రిగారి చుట్టూ తిరుగుచున్నారేగాని మన బాధలను గమనించే నాథుడే లేడు. మదరాసు రాష్ట్రంలో కరెంటు కొరత యేర్పడినదని ముఖ్యమంత్రి కరుణానిధిగారు బొగ్గు సప్లయి కొరకు వెంటనే కొన్ని వేల టన్నులు పంపుచున్నామని మదరాసుకు చెందిన కేంద్రమంత్రి మోహనకుమారమంగళంగారు సెలవిచ్చి నప్పటికూడా జరుగుచున్నది. కాని ఆంధ్రప్రాంతంలో కరెంటు లేక ప్రజలు బాధపడుచున్నారని మనమంత్రులకు తెలియేయు పూరుకున్నారు. విద్యుచ్ఛక్తి కొరతవలన పరిశ్రమలు పని చేయడంలేదు. రైతుల బాధలు చెప్పనలవిగాదు. పైర్లన్ని ఎండిపోయున్నవి. ఆయిల్ ఇంజన్లు కొనవలయునన్న ధరలు ఆకాశాన్నంటుచున్నవి. ఇంజన్లకు కిరోసిన్, డీజిల్ దొరకటంలేదు. 'కొత్త గూడెం' ధర్మల్ కేంద్రంలోపేరు పనిపూర్తి చేయడం జరిగిందని యీనెల 15వతేదీ నుండి క్రమంగా కరెంటు సప్లయి జరుగుతుందని గవర్నరు సలహాదారు శరీన్ గారు సంభ్రమాశ్చర్యము జేశారు. కాని ఒక గంట కూడా రైతులకు కరెంటు సప్లయి క్రమంగా జరుగడంలేదు. నేడు ఆంధ్రప్రాంతములో రాష్ట్రపతిపాలన జరుగుచున్నది. ఇప్పుడు ప్రజల కష్టాలను గమనించవలసిన బాధ్యత కేంద్రప్రభుత్వముపై యున్నది. కాబట్టి ఆంధ్రప్రాంతము నుండి మంత్రులుగా నున్నవారు యిప్పటి ప్రజల కష్టాలను గమనించి నిర్వుచ్చక్తి సప్లయి క్రమంగా జరుగునట్లు చూడవలసినదిగా కోరుచున్నాను.

పి. రామచంద్రదాడ్డి,
భారత్ కృషిక్ సమాజఅధ్యక్షులు,
సత్యవేడు, చిత్తూరు జిల్లా.

పాఠకులలేఖలు

విజ్ఞప్తి

ఆర్యా, ఆంధ్రలో జరుగు వుద్యమము పట్ల అన్ని వర్గాలవారు తమ మద్దతు విచ్చి వుద్యమములో పాల్గొనుచుంటిరి. హైదరాబాద్ నందుగల పెక్కు ఫ్యాక్టరీలలో ఆంధ్ర వుద్యోగులు చిన్నాపెద్ద వున్నారు. కాని వీరు ఈ వుద్యమమునకు సరియైన మద్దతు ఇవ్వలేదు. ఎందుకింత నిర్లక్ష్యముతో వున్నారు? బంగ్లాదేశ్ సహాయార్థము వీరు ఒక్కొక్కరోజు జీతము విరాళముగా ఇచ్చియున్నారు.

మన సోదర ఆంధ్ర ఎన్.జి.వో.లు ఈ నగరమందు 2 హామీలుగా పనిచేస్తుంటే ఎవరూ ఏ విధమైనా సహాయము చేయలేదు. అందువలన ఇక నుండి ఫ్యాక్టరీ వుద్యోగులు కూడా ఎన్.జి.వో. లకు తగురీతిని సహాయముచేసి ఈ వుద్యమమునకు తమ మద్దతు ప్రకటించవలసినదిగా కోరుచున్నాను. "జై ఆంధ్ర".

వి.వి.రావుమేనే,
8.3.903 4,
వాగార్జునవగర్ కాలనీ,
హైదరాబాద్—38.

శ్రీ పి. వి. కి ఒక విజ్ఞప్తి

ఆర్యా, మన ప్రియతమ నాయకులు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి.వి. నరసింహారావుగారి హైదరాబాదులో సమైక్యత సభలను ఏర్పాటు చేయడం ముదావహం. ఇట్టి సభలను అమెరికా, ఫ్రాన్సు, ఆస్ట్రేలియా స్విట్జర్లాండు, బ్రిటన్‌లలో కూడా ఏర్పాటు చేయవలసిందిగా ఆయన్ని ప్రార్థిస్తున్నాను.

జి. సత్యనారాయణ,
నెం. 3, బరకార్డ్,
మద్రాసు—12

మనవి

ఆర్యా, ది 20—2—1973 ఇష్టాగోష్ఠి కార్యక్రమమందు శ్రీరికతో అలిండియా రేడియో వారు సర్వశ్రీ ఎస్. కోటేశ్వరరావు, చలపతిరావు గార్లతో సాయంకాలము గం. 7—50 నిముషాలకు ప్రసారము చేసారు. ఆ కార్యక్రమములో ఎన్.జి.వో.లు రాజకీయ కారణములతో సమ్మెలో దిగుట అసమంజసమని సెలవిచ్చియున్నారు. మరియు గత పదారు సంవత్సరములుగా ఎన్.జి.వో.లు ప్రభుత్వ పరముగా ఏవీ చేయలేదని కూడ సెలవిచ్చియున్నారు. ఇనిగాక మరికొన్ని అభిప్రాయములను గూడ ప్రసారము చేసియున్నారు. ఈ కార్యక్రమ సంతయూ ప్రజలను పెడత్రోవ పట్టించుటకు నుద్దేశించినట్లగపడుచున్నది.

ఆలిండియా రేడియోవారు, ప్రజల బాగు నుద్దేశించి ప్రసారములను చేయు నుద్దేశము గిలావైనచో పై కార్యక్రమము గాక ఎన్.జి.వో. నాయకుల బవాబును గూడ ప్రసారము చేసి న్యాయము చేకూర్చి వలసినదిగా కోరుచున్నాను. కాబట్టి ఈ వుత్తరము వాసిన నాకు అవకాశమిచ్చినపై కార్యక్రమములో పాల్గొన్న వారి అభిప్రాయము లెవ్వైధముగా తప్పో వివరించుటకు సిద్ధమయి యున్నాననియూ మనవి చేయుచున్నాను. అంతేకాని, వారి అభిప్రాయములను మాత్రము ప్రచారము చేసి ప్రజలను మోసగించుటకు ప్రయత్నించవద్దనియూ మనవి చేయుచున్నాను.

ఇప్పటికే ప్రజలలో ఆలిండియా రేడియో అంటే "ఆలిందిర రేడియో, అబద్ధాలవాణి" యను నభిప్రాయ మంకురించినది. దీనిని స్థిరపడునట్లు చేయవద్దని ప్రతిముఖమున ఆలిండియా రేడియో, విజయవాడ వారికి నవినయముగా మనవి చేయుచున్నాను.

వంకమామిడి వాలయ్య,
ఒక ఎన్.జి.వో., పాలశీతల కేంద్రము,
హనుమాన్ జంక్షన్,
కృష్ణా జిల్లా.

ఇలా ?

ఆర్యా, ఆంధ్రప్రాంతములో జరుగుచున్న ఆందోళనలను గురించి ప్రసంగిస్తూ బి. వి. మల్లారెడ్డి గారు తాము ప్రత్యేక ఆంధ్ర కోసము చివరి ఆంధ్రుడిగా ఆత్మాహుతి చేసుకొనెదమని ఆంధ్రప్రతికలో ప్రచురించినారు. ఆంటే అయన వుద్దేశ్యము ప్రత్యేకాంధ్రకోసేవారు అంతా నాశనమైన తరువాత అయిన ఆత్మాహుతి చేసుకొనుట అని అర్థమా? ఆంధ్రకోసరి ప్రకాశం పంతులు తమని పంపివేయవ ప్రజలను చంపవలసినదని హెచ్చరించారు. కాని బి. వి. గారి ప్రకటన ఆందుకు విరుద్ధముగా వున్నది. నాయకులే అటువంటి ప్రకటనలు చేస్తే ప్రజలు పి. ఆర్. పి. వారికి బలి కావలసినదేనా?

జై ఆంధ్ర.
పి. పూర్ణిమ.
2/6. బాడీపేట.
గుంటూరు.

దినఘలం

6-3-1973 మంగళవారం
శ్రీ నం. 1894 ఫాల్గుణమాసం 15

నూతన వ్యవహారాలకు

మార్చి 6 మంగళవారం—మంచిది. 7 బుధవారం—మంచిది.

[illegible]

మార్చి 6 మంగళవారం—తిథి. మంచిది. నక్షత్రం సామాన్యం. సిద్ధయోగం మంచిది. 7 బుధవారం—తిథి మంచిది. నక్షత్రం మంచిది. ఉత్పాతయోగం మంచిది కాదు.

(వర్జ్యము, దుర్ముహూర్తము గమనించగలరు.)

[illegible] —లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును. ఉద్యోగంలో మెప్పుకొరకు కార్యభారాన్ని వహిస్తారు. విద్యా వైజ్ఞానిక రంగాలలో మీ కృషికి ఆటంకాలు వస్తాయి. భరణి నక్షత్ర జాతకులు మిగిలినవారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాల అవసరం.

వృషభం—వృత్తి వ్యాపారాలలో మీ ఆలోచనలకు తగిన అవకాశాలు లభిస్తాయి. మీతో వ్యవహారాలు బాగుంటాయి. నవీనయానికి యేదో ఒక విధంగా డబ్బు చేతికి వస్తుంది. రోహిణి నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

[illegible] —వ్యాపారం విపరీతం ప్రయత్నాలు బాగుంటాయి. సహోద్యోగుల తోడ్పాటు వ్యవహారాలు లాభించగలవు. సంతోషకరమైన వార్తలు వింటారు. ఆరోగ్యం బాగుంటుంది. ఉత్తరాభాద్ర నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగుంటుంది.

[illegible] —మీ యానికి మేధోపరమైన విధంగా గుర్తు చేతికి రాగలదు. ప్రయాణాలు తిరిగి స్తాయి. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. నూతన విషయాలు తెలుసుకొంటారు. పూర్వాభాద్ర నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగుంటుంది.

[illegible] —ఇదివరకు మీకార్యక్రమాల్లో ఏర్పడిన అవరోధాలు తొలగిపోతాయి. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. ఉద్యోగ కార్యక్షేత్రాలలో పాల్గొంటారు. బంధు మిత్రులతో సమావేశాలు ఏర్పడతాయి. ఉత్తరాభాద్ర నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

[illegible] —వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. ప్రయాణాల ద్వారా కార్యసాధన చేయగలరు. వినోద కాలక్షేపాలలో పాల్గొంటారు. దైవ కార్యాలు నెరవేరుతాయి. పునర్వసు నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగుంటుంది.

[illegible] —ఈ దినం మీ కార్యక్రమాలలో అనుకూలమైన మార్పులు వస్తాయి. మిత్రులకు సహాయం చేస్తారు. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. నూతన విషయాలను తెలుసుకొంటారు. పుష్యమీ నక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

[illegible] —వృత్తిలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు. సహోద్యోగులతో కూడి వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ఆరోగ్యం బాగుండదు. అనవసరమైన వ్యయం చేస్తారు. పుష్యమి నక్షత్ర జాతకులు మిగిలినవారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాల అవసరం.

కన్య—వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు అనుకొన్నట్లుగా నెరవేరతాయి. ప్రయోజనకరమైన పరిచయాలు యేర్పడతాయి. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. ఉత్తరా నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగుంటుంది.

తుల—కొన్ని వ్యవహారాలలో మీకు అవసరమైన సందేహాలు కలుగుతాయి. రావలసిన డబ్బు సమయానికి అందక పోవడంవలన ఇబ్బంది కలుగుతుంది. పుణ్య కార్యాలు చేస్తారు. స్వాతీ నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

వృశ్చికం—వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. సాహిత్య కళా రంగాలలో మీ కృషి రాణిస్తుంది. ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయి. విలువైన వస్తువులు కొంటారు. అనూరాధా నక్షత్ర జాతకులకుమాత్రం బాగుండదు.

ధనుస్సు—మీ మంచితనమే కొన్ని వ్యవహారాలలో మీకు ఇబ్బందిని కలిగిస్తుంది. ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు బాగుంటాయి. దైవ కార్యాలు నెరవేరతాయి. పూర్వాషాఢ నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మకరం—వ్యాపార విపరీతం ప్రయత్నాలు బాగుంటాయి. సహకారంతో మీకు వ్యవహారాలు లాభించగలవు. సంతోషకరమైన వార్తలు వింటారు. ఆరోగ్యం బాగుంటుంది. ఉత్తరాషాఢ నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగుంటుంది.

కుంభం—ఈ దినం మీ కార్యక్రమాలలో అనుకూలమైన మార్పులు వస్తాయి. మిత్రులకు సహాయం చేస్తారు. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. నూతన విషయాలను తెలుసుకొంటారు. పునర్వసు నక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

మీనం—వృత్తిలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు. సహోద్యోగులతో కూడి వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ఆరోగ్యం బాగుండదు. అనవసరమైన వ్యయం చేస్తారు. పుష్యమి నక్షత్ర జాతకులు మిగిలినవారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

—సుప్త

ఇందిరమ్మా, నిదురలెమ్మా

ఇందిరమ్మా నిదురలెమ్మా
ముందుగాసే మేలు కొమ్మా
ఎందుకయిన ముందిదమ్మా
ఇందిరమ్మా నిదురలెమ్మా

స్వేచ్ఛకోసం బంగ్లదేశ చావుబతుకుల
అన్యాయపై తే,
సాహసించి సాయపడ్డావ్ శాంతిపక్షి
చరితకెక్కావ్!

రుధిరధారల ధరణి అంధ్ర రూపుదాల్చెను
క్షుద్ర భూమిగ
బధిరవైతివి ఇందిరమ్మా! పెదవిపిడవవు
ఎందుకమ్మా?

కుమారి కె. విజయలక్ష్మి,
కళారాధన,
16.ఎ, తిలక్ స్ట్రీట్,
టి.నగర్, మదరాసు.—

ఆంధ్రప్రాంతపు కేంద్ర మంత్రులకు విజ్ఞప్తి

అయ్యా! ఆంధ్రప్రాంతములోని ప్రజలు ఆనాడు పడ్డ కష్టాలకు గురి యగుచుండుట ఆంధ్రప్రాంతము తరపున మంత్రులుగా నున్నవారికి ఏమైక్యవాదులనే పార్లమెంటు సభ్యులకు తెలియనిదికాదు. ఇప్పటి ప్రజల కష్టాలను గమనించి పదవుల కోసమ ప్రధానమంత్రిగారి చుట్టూ తిరుగుచున్నారేగాని మన బాధలను గమనించే నాథుడే లేడు. మదరాసు రాష్ట్రంలో కరెంటు కొరత యేర్పడినదని ముఖ్యమంత్రి కరుణానిధిగారు బొగ్గు సప్లయి కొరకు వెంటనే కొన్ని వేల టన్నులు పంపుచున్నామని మదరాసుకు చెందిన కేంద్రమంత్రి మోహనకుమారమంగళంగారు సెలవిచ్చి నప్పటికూడా జరుగుచున్నది. కాని ఆంధ్రప్రాంతంలో కరెంటు లేక ప్రజలు బాధపడుచున్నారని మనమంత్రులకు తెలియేయు పూరుకున్నారని. విద్యుచ్ఛక్తి కొరతవలన పరిశ్రమలు పని చేయడంలేదు. రైతుల బాధలు చెప్ప

కర్నూలులో 2 వేల మంది నిరాహారవ్రతుల ప్రదర్శన

చీరాలలో ఉద్రిక్తతకు దారితీసిన సమైక్య వాదుల ఊరేగింపు

(స్వకీయ విలేఖరి)

కర్నూలు, మార్చి 5 : రెండువేలమంది నిరాహారదీక్షాపరులు ఆంధ్రసేన అధ్యక్షుడు శ్రీ పి. రామయ్య నాయకత్వాన మొన్న పురవీధులలో పూరేగింపు జరిపారు. ఆ తర్వాత వీరు జిల్లా కలెక్టరు శ్రీ టి. ఎన్. ఆర్. రావుకు ఒక మెమొరాండం సమర్పించారు.

చవుక డిపోలు తెరవాలని, బియ్యం కిలో రూపాయికి, పప్పు కిలో 75 పైసలకు అమ్మేటట్లు చూడాలని వీరు తమ మెమొరాండంలో కోరారు. పేదలకు ఉపాధి కలిగించడానికి సహాయ కార్యక్రమాలు అమలు పరచాలని, ఇతర ప్రాంతాలకు ధాన్యాల దొంగ రవాణాను అరికట్టాలని వారు కలెక్టరుకు విజ్ఞప్తి చేశారు.

కలెక్టరు శ్రద్ధగా విని తగు చర్యలు గైకొనగలనని హామీ యిచ్చారు.

కర్నూలులో నిన్న ఆంధ్రసేనఆధ్వర్యాన బహిరంగ సభ జరిగింది. దీనికి శ్రీ పి. రామయ్య అధ్యక్షత వహించారు. పట్టణ కార్యాచరణ సంఘం అధ్యక్షులు శ్రీ కె.ఇ. మాదన్న(ఎమ్. ఎల్.సి.) మాట్లాడుతూ, ప్రత్యేకాంధ్రను సాధించేవరకు సమైక్యంగా పోరాడాలని,ఆంధ్రసేన సభ్యులు దవుర్జన్య చర్యలు మానాలని, ఉద్యమాన్ని శాంతియుతంగా కొనసాగించాలని కోరారు. ఈ సభలో శ్రీ బుద్ధకవి, కె. వెంకట్ స్వామి, మార్టిన్‌లూథర్, జయరామిరెడ్డి ప్రభృతులు ప్రసంగించారు.

కర్నూలు జిల్లా కలెక్టరు మొన్న పత్రికల వారితో మాట్లాడుతూ, ఉద్యమం సంస్కరంగా గత రెండు మాసాలుగా ఇక్కడ వున్న సైనిక దళాలు నిన్న వెళ్లిపోయినవని, సి.ఆర్.పి.మాత్రం ఇంకా వున్నవని చెప్పారు.

ఈ నెల 5వ తేదీనుంచి బడులకు వెడుతున్నట్లు ఉపాధ్యాయ ప్రతినిధులు తనను కలుసుకుని చెప్పారని కలెక్టరు తెలిపారు.

ఇన్ని మాసాలుగా ఏ పైపునుంచి తమకు అర్థికసహాయం లభించలేదని అందుచేత ఒకనెల జీతమైనా అడ్వాన్సుగా ఇస్తే బడులకు తిరిగి వెళ్లడానికి సిద్ధమని ఉపాధ్యాయుల తెలిపినట్లు తెలుస్తున్నది.

జిల్లాలోని అన్ని ప్రాంతాలనుంచి ఉపాధ్యాయులనుంచి అనుకూలమైన సమాచారం వస్తున్నదని (ఒకటి, రెండు ప్రదేశాలు మినహా) కలెక్టరు చెప్పారు.

కర్నూలు, నంద్యాల, ఆదోని పట్టణాలలో నిన్న సివిల్ సప్లయి అధికారులు దాడులు జరిపి పెద్ద మొత్తాలలో ధాన్యం నిల్వలను పట్టుకున్నారని కలెక్టరు చెప్పారు.

ఉద్యమ నాయకులు జర్నలిస్టులను బెదిరిస్తేనూ, జర్నలిస్టుల విధులలో జోక్యంచేసుకుంటేనూ ఉద్యమానికి సంబంధించిన వార్తలను సంపదాన్ని విరమించాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్‌కు చెందిన కర్నూలు జిల్లాశాఖ నిన్న ఇక్కడ జరిపిన అత్యవసర సమావేశంలో తీర్మానించింది. వ్యక్తిగత విమర్శలు ఏ రూపంలో ఉన్నా పత్రికలు ఆ వార్తలను ప్రచురించడానికి నిరాకరించాలని మరొక తీర్మానం చేసింది.

జర్నలిస్టులకు రెండవ వేజ్‌బోర్డు సిఫారసులు వచ్చిన తర్వాత కూడా మునిసిపల్ జర్నలిస్టుల, నుబ్బయిల పార్ట్‌టైమ్ వేతనం పని పరిస్థితులు మెరుగు పడలేదని మేనేజిమెంట్లు వర్కర్సు పరిస్థితులను సవరించాలని మరొక తీర్మానంలో కోరబడింది.

మహానందిలో యజ్ఞం

కర్నూలు జిల్లా మహానందిలో శ్రీమహారుద్రయజ్ఞం, చండీయజ్ఞం మే నెలలో జరుగుతుంది. ఇది విజయవంతం కావడానికి ప్రజలు తగు సహాయం చేయాలని నిర్వహణ కార్యకర్తల్ని డాక్టర్ వి. వి. రామన్న పంతులు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ద్రోణాచలం తాలూకా వ్యవసాయవిద్యుత్ వాడకదారులు ద్రోణాచలం పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ కె. హరినారాయణరెడ్డి అధ్యక్షతన సమావేశమై, వ్యవసాయ సక్రమ ప్రభుత్వం సరింతగా విద్యుత్‌ను విరహిత చేయాలని కోరుతూ తీర్మానించారు.

ఏలేశ్వరంలో అల్లూరి సీతారామరాజు సేన ఆర్గనైజర్ అరెస్ట్

పెద్దాపురం, మార్చి 5 : ఆంధ్రవీర అల్లూరి సీతారామరాజు సేన ఆర్గనైజరు, ఏలేశ్వరం మేజర్ పంచాయితి సర్పంచ్ శ్రీ అలమండ పాండురంగస్వామిని ఆంతరంగిక భద్రతా చట్టం క్రింద ఏలేశ్వరంలో అరెస్టు చేసి, రాజమండ్రి సెంట్రల్ జైలుకుతీసుకు వెళ్లారు.

శ్రీ పాండురంగస్వామి అరెస్టుకు నిరసనగా ఏలేశ్వరం పట్టణ కార్యాచరణ సంఘం పిలుపుపై మొన్న పట్టణంలో పూర్తి హర్తాల్ జరిగింది. కాపీహోటళ్లు, భోజనహోటళ్లు, సహా అన్ని దుకాణాలను, సంస్థలను మూసివేశారు.

కార్యాచరణ సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఎస్. వీరభద్రరావు అధ్యక్షతను జరిగిన బహిరంగ సభలో స్వాతంత్ర్యయోధుడు శ్రీ గణపతిరాజు సీతారామచంద్ర, జి. ఒ. మూర్తిరాజు, ఎన్. బి. ఒ. నాయకుడు శ్రీ పి. వెంకటేశ్వరరావు, యువజన నాయకుడు శ్రీ మామిరెడ్డి వెంకట సత్యనారాయణమూర్తి, పంచాయితి ఉపసర్పంచ్ శ్రీ వాగుపీర్రాజు ప్రభృతులు శ్రీ పాండురంగస్వామి అరెస్టును ఖండించారు. ప్రజాస్వామ్య పద్ధతులలో ఆంధ్ర రాష్ట్ర సాధనకు కృషి చేస్తున్న శ్రీ స్వామిని అరెస్టు చేయడం అనుచితమన్నారు. ప్రత్యేకాంధ్రను ఏర్పాటు చేస్తూ పార్లమెంటు ప్రస్తుత సమావేశంలోనే ఒకప్రకటన చేయాలని ప్రధానికి వక్తలు విజ్ఞప్తి చేశారు.

గుడివాడలో పలువురి అరెస్ట్

గుడివాడ, మార్చి 5: కేంద్ర కార్యాచరణ సమితి పిలుపునందుకుని గుడివాడ పట్టణ కార్యాచరణ సమితి ఆధ్వర్యాన నిన్న పట్టణంలో ప్రత్యేకరాష్ట్ర ఉద్యమ కారులు శ్రీ పొట్టి శ్రీరాములు హైస్కూలులో సమీకరింపబడి, 144వ సెక్షన్ ధిక్కరించి పూరేగింపు జరుపడానికి ప్రయత్నించినందుకు పోలీస్ అధికారులు 51 మంది పురుషులను, 18 మంది స్త్రీలను అరెస్టు చేశారు.

అరెస్టయినవారు వాహనాలమీదికాక కాలినడకను ప్రధాన రహదారిగుండా పెద్ద పూరేగింపుతో, నినాదాలతో స్థానిక మున్సిఫ్ మేజిస్ట్రేటుకోర్టు వద్దకు వెళ్ళారు.అక్కడ వారిని సబ్‌జైలులో పెట్టారు.

అరెస్టయినవారిని మేజిస్ట్రేటు ముందు హాజరు పరచగలరని తెలిసింది. వారికి భోజన సదుపాయాలు కూడా ఏర్పాటు చేస్తామని డి. ఎస్. పి. శ్రీ సుబ్బారాయుడు, ఆర్. డి. ఒ. శ్రీ ఎస్.వి.హెచ్.శాస్త్రి విలేఖరులకుచెప్పారు.

అరెస్టయిన వారిలో పట్టణ కార్యాచరణ సమితి తాత్కాలిక అధ్యక్షుడు శ్రీ టి. పురుషోత్తమరావు, సభ్యుడు పెయ్యేటి వెంకట్రావు, న్యాయవాదుల సంఘాధ్యక్షులు కె. లక్ష్మణస్వామి,లెక్చరర్లు పి. భాస్కరరావు వి. బి. చంద్రశేఖరరావు సాంబశివరావు, ఎన్. జి. వో. ల సంఘం అధ్యక్షుడు, కార్యదర్శి శ్రీ వి. వి. సుబ్బారెడ్డి, బి. హెచ్. యు. భాస్కరశర్మ, మున్సిపల్ ఉద్యోగులకన్వీనర్ ఎం. జగన్మోహనరావు,న్యాయవాది బి. లోకాభిరామయ్య, ఈడ్పుగంటి లింగయ్య, ఈడ్పుగంటి బాపమ్మ, చల్లగుళ్ళ వెంకట సుబ్బమ్మ, ఎ. భగీరథమ్మ, అట్లూరి కోటేశ్వరమ్మ, ఆడిటర్ వి. రామమోహనరావు మొదలైనవారున్నారు.

ఈడ్పుగంటి లింగయ్య కుటుంబ సభ్యులంతా అరెస్టయారు. (స్వ.వి.)

కలెక్టరు విజ్ఞప్తి మేరకు విద్యాసంస్థలు ప్రారంభం: కార్యాచరణ సమితి పిలుపుపై విద్యార్థుల సమ్మె

కడప, మార్చి 5: జిల్లా కలెక్టరు విజ్ఞప్తి నవసరించి కడపజిల్లాలోని అన్నిప్రాథమిక, సెకండరీ పాఠశాలలను, కళాశాలలను ఈ నెల 1వతేదీనుండి ఆయా సంస్థల అధిపతులు తెరిచారు. అయితే జిల్లా విద్యార్థి సంయుక్త కార్యాచరణ సమితి పిలుపు ననుసరించి విద్యార్థులు మటుకు తరగతులకు హాజరు లేదు.

ప్రత్యేకాంధ్ర ఏర్పాటునకు ప్రధాని అంగీకరించేవరకు తరగతులకు హాజరుకారాదని విద్యార్థి సంయుక్త కార్యాచరణసమితివిద్యార్థులను కోరింది.

ప్రభుత్వ కళాశాల సిబ్బంది మటుకు ఈ నెల 1వ తేదీన విధులకు హాజరై, రెండవ తేది నుండి నిరవధిక సమ్మె చేస్తున్నట్లు ప్రిన్సిపాల్‌కు నోటీసు యిచ్చారు.

ప్రాథమిక పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు కొందరు ఈ నెల రెండవ తేదీన బయటకు పోవటం కనిపించింది. పత్రికా విలేఖరులు ఆ విషయమై వారిని ప్రశ్నించగా తాము సమ్మెలో పాల్గొంటున్నట్లు వారు చెప్పారు.

కడప పురపాలక ఉన్నతపాఠశాలలోను, మరికొన్ని పాఠశాలలు, కళాశాలలలోను ఒక్క విద్యార్థికూడా లేకపోయినప్పటికి ప్రధానోపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులు కూర్చుని వుండటం కనిపించింది.

మార్చి 8 వరకు కోర్టుల బహిష్కరణ

మార్చి 8వ తేదీ వరకు కోర్టులను బహిష్కరించాలని కడప బార్ అసోసియేషన్ ఒక సమావేశంలో నిర్ణయించింది.

మూడు శాఖలకు ఒకే అధికారి

అత్యవసర పర్యగా కడప జిల్లాలో ట్రెజరీ అధికారి పదవి, ప్రాంతీయ రవాణా అధికారి పదవి, కడప మునిసిపల్ కమిషనర్ పదవుల బాధ్యతలను అదనంగా స్వీకరించవలసిందిగా కడప ఆర్.డి.ఒ.ను జిల్లాకలెక్టరుఆదేశించారు.

కలెక్టరు ప్రకటించినట్లుగా రైతులకు ఎరువులు అందటంలేదని అనేకమంది రైతులు విలేఖరులతో చెప్పారు. సకాలంలో ఎరువులు అందకపోతే పంటలు దెబ్బతింటాయని గూడా వారు అన్నారు. (స్వ. వి.)

———:o:———

ప్రాథమిక పాఠశాలలు పునరారంభం

పశ్చిమగోదావరి గ్రామీణ ప్రాంతాలలో: కలెక్టరు వెల్లడి

ఏలూరు, మార్చి 5: భూమి తనఖా బ్యాంకు ఇన్–చార్జి బిజినెస్ మేనేజర్ శ్రీ కొడాలి గోపాలకృష్ణన్నను విధుల నిర్వహణలో వుండగా నిర్బంధంలోని తీసుకొన్నారని ఆరోపిస్తూ ఇక్కడ రెండవ టవును పోలీసుస్టేషను సబ్–ఇన్‌స్పెక్టరుపై, శ్రీ బి. చంద్రశేఖరరావు వ్యక్తిగతంగా ఫిర్యాదు చేశారు.

జిల్లాలోని ఎలిమెంటరీ స్కూళ్లన్నిన్న తెరువబడినవి. జిల్లాలోని కేంద్రం కాక ఇతర పట్టణాలు, గ్రామాలలో(మొఫిజిల్ ఏరియాస్) పాఠశాలలు ఎట్టి ఆటంకం లేకుండా పని చేసినవని 50శాతం మంది విద్యార్థులు హాజరైనారని, ఆటంకాలు కలకలగజేయటానికి వీలు లేకుండా పోలీసులు అన్ని ముందు జాగ్రత్త చర్యలూ తీసుకొన్నారని జిల్లా కలెక్టరు శ్రీ గోవిందరాజన్ తెలియచేశారు.

పాల సరఫరాశాఖ, వ్యవసాయశాఖలకు చెందిన గెజిటెడ్ ఆఫీసర్లు, రోడ్లు భవనాలు, వాణిజ్య పన్నుల శాఖలకు చెందిన కొందరు గెజిటెడ్ ఆఫీసర్లు, అర్బరు బి. డి. ఒ.లు, తమ విధులకు హాజరైనారని కూడా కలెక్టరు తెలియచేశారు.

ఒకవారంలోగా మిగిలిన గెజిటెడ్ ఆఫీసర్లు కూడా, విధులకు హాజరు కాగలరనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

లోగడ రక్షణ సర్వీసులకు చెందిన మాజీ సైనికులు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం శాంతియుత ప్రజాస్వామ్య పద్ధతుల ద్వారా పోరాటం సాగించుటకు, ముక్తి వాహిని (లిబరేషన్ ఆర్మీ) ఏర్పాటు చేయబడినది. ఎన్. సి. సి. కేడెట్‌లను కూడా చేరవలసిందిగా విజ్ఞప్తి చేయబడినది. (స్వ. వి.)

———:o:———

పార్లమెంటులో ప్రధాని ప్రకటన

కాకినాడ కాకాని బ్రిగేడ్ నాయకుని విమర్శ

కాకినాడ, మార్చి 5 : అంతరంగికభద్రతా చట్టం క్రింద రెండుసార్లు అరెస్టయి విడుదలయ్యిన కాకినాడ కాకాని బ్రిగేడ్ అధ్యక్షులు శ్రీ గురజాడ వెంకటరావు ఒక పత్రికా ప్రకటన చేస్తూ ప్రత్యేకాంధ్ర రాష్ట్రం గురించి ప్రధాన మంత్రి పార్లమెంటులో చేసిన ప్రసంగం నిమ్నయికరంగా వున్నదని అన్నారు. ప్రజాస్వామ్య ప్రయోజనాల దృష్ట్యా సీ ప్రజలు ప్రత్యేకాంధ్ర రాష్ట్రాన్ని కోరుతున్నారని ఆయన చెప్పారు. ప్రధాని తన మొండి పట్టుదలను విడనాడి ప్రజాభీష్టాన్ని మన్నించాలని ఆయన కోరారు. శ్రీ నూకల రాధ ప్రభృతులులను విడుదల చేయాలని ఆయన కోరారు. (స్వ.వి.)

———:o:———

"విధి నిర్వహణకు హాజరుకండి"

ప్రభుత్వోద్యోగులకు శ్రీ లక్ష్మణ్‌బాపూజీ విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 5 : కేంద్ర నాయకత్వం ఆంధ్ర నాయకులతో చర్చలు ప్రారంభించిన దృష్ట్యా ప్రజలు, ముఖ్యంగా నిరుపేదవర్గాలవారు ఇంకేమాత్రం ఇబ్బంది పడకుండాను విధి నిర్వహణకు హాజరు కావలసిందిగా మాజీమంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ నిన్న ప్రభుత్వోద్యోగులకు విజ్ఞప్తి చేశారు.

ప్రధానమంత్రితో చర్చలు జరపాలన్న శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నిర్ణయం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థలో సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని దవుర్జన్య పద్ధతుల ద్వారా కాక, పరిస్పర చర్చల ద్వారానే సాధించుకోగలమని అన్నారు.

భీభత్సత సమస్యకు సత్వర పరిష్కారాన్ని కనుగొనాలని ప్రధానమంత్రి చాలా ఆతృతచెందుతున్నట్లు ఆమెతో తాను జరిపిన చర్చల వల్ల తేలిందని, అందుచేత సమస్య పరిష్కారానికి అన్ని వర్గాల ప్రజలు ప్రధానికి ఒక అవకాశం యివ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రజాస్వామ్యం అంటే తెలియని ప్రధాని

రాష్ట్ర జనసంఘ నాయకుని సమర్థన

కాకినాడ, మార్చి 5 : ప్రజాస్వామ్యంలో ప్రభుత్వమే నిర్ణయాలు చేస్తుంది గాని, ప్రతిపక్షాలు, వీధుల్లో ప్రజలు కాదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అన్న మాటలు ఆసహనానికి పరాకాష్ఠ అనీ, ప్రజాస్వామ్యం ప్రధాన లక్షణాలపట్ల ఆమె అజ్ఞానానికితార్కాణాలని, ఆంధ్రప్రదేశ్ భారతీయ జనసంఘం అధ్యక్షుడు డాక్టర్ టి. వి. ఎస్. రాజు ఒక ప్రకటనలో విమర్శించారు.

ప్రధానితో యిచ్చకాలు పలికేవారు ఇప్పటికే ఆమె చుట్టూ చాలా మంది ఉన్నారని, ప్రతిపక్ష నాయకులు కూడా అలా తయారు కావాలని ఆమె భావిస్తే యిప్పుడు మనకున్న కొద్దిపాటి ప్రజాస్వామ్యం కూడా అంతరించి పోతుందని ఆయన అన్నారు.

పరిస్థితులను విషమింప జేయడం, ఆ తర్వాత నిందలు వేయడానికి బలిపశువులను వెదకడం పాలకపక్షానికి అలవాటయిపోయిందని, ప్రజాభీష్టాన్ననుసరించి రాష్ట్ర విభజనకు సూత్రప్రాయంగా అంగీకరించి, త్వరగా విభజన చర్యలు గైకొనడానికి యిప్పటికైనా సమయం మించిపోలేదని ఆయన అన్నారు.

———o———

ఉద్యమంపై ప్రధాని వ్యాఖ్య : అక్కల కోటయ్య విమర్శ

పేరాల, మార్చి 5: ప్రజాస్వామ్యంలో ప్రభుత్వం నిర్ణయాలను చేస్తుంది గాని, వీధుల్లో గుమి గూడే ప్రజలు చేయజాలరని పార్లమెంట్‌లో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అన్న మాటలు ఆందోళనానికి పరాకాష్ఠ అనీ, ప్రజాస్వామ్యం ప్రధాన లక్షణాలపట్ల ఆమె అజ్ఞానానికితార్కాణాలని, ఆంధ్రప్రదేశ్ భారతీయ జనసంఘం అధ్యక్షుడు డాక్టర్ టి. వి. ఎస్. రాజు ఒక ప్రకటనలో విమర్శించారు.

ప్రధానితో యిచ్చకాలు పలికేవారు ఇప్పటికే ఆమె చుట్టూ చాలా మంది ఉన్నారని, ప్రతిపక్ష నాయకులు కూడా అలా తయారు కావాలని ఆమె భావిస్తే యిప్పుడు మనకున్న కొద్దిపాటి ప్రజాస్వామ్యం కూడా అంతరించి పోతుందని ఆయన అన్నారు.

పరిస్థితులను విషమింప జేయడం, ఆ తర్వాత నిందలు వేయడానికి బలిపశువులను వెదకడం పాలకపక్షానికి అలవాటయిపోయిందని, ప్రజాభీష్టాన్ననుసరించి రాష్ట్ర విభజనకు సూత్రప్రాయంగా అంగీకరించి, త్వరగా విభజన చర్యలు గైకొనడానికి యిప్పటికైనా సమయం మించిపోలేదని ఆయన అన్నారు.

———o———

నెల్లూరులో మృతవీరుల సంస్మరణ దినోత్సవం

స్మారక చిహ్నానికి, పార్కుకు ప్రారంభోత్సవం

(స్వకీయ విలేఖరి)

నెల్లూరు, మార్చి 5 : మృతవీరుల సంస్మరణ దినోత్సవం ఈ నెల 2వ తేదీన ఇక్కడ ఎ. సి. సుబ్బారెడ్డి విగ్రహానికి ఎదురుగా వున్న జై ఆంధ్ర పార్కులోజరిగింది. జిల్లా బస్సుయజమానుల సంఘాధ్యక్షుడు శ్రీ కల్వకుర్తి వెంకటరెడ్డి మృతవీరుల స్మారక చిహ్నానికి, జై ఆంధ్ర పార్కుకు ప్రారంభోత్సవం చేసి జై ఆంధ్ర పతాకాన్ని ఆవిష్కరించారు. శాంతియుతంగా ఆందోళన జరుపుతున్నవారిపై ఆనం వెంకటరెడ్డి, ఆయన కుటుంబీకులు, ఆయన అనుచరులు అమానుషంగా ప్రవర్తించిన తీరును శ్రీ వెంకటరెడ్డి ఖండించారు. నెల్లూరు జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ వేనూరు గోపాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ, ప్రధాన మంత్రిచే నియమించబడిన మన ముఖ్య ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారని, ఆ విధంగానే ఒరిస్సాలో నామినేటెడ్ ముఖ్యమంత్రి కూడా ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారని ఇది ఇతర రాష్ట్రాలకు దావాగ్నిలా వ్యాపిస్తోందని అన్నారు.

పవిత్రమయిన ఆశయం కోసం సమైక్యంగా నిలవి వున్న నాలుగు లక్షల మంది ఎన్.జి.ఒ.ల పైభరిని ఆయన ప్రసంసించారు. ఆందోళనసమయంలో ఎన్.జి.ఒ.లకు తోడ్పడ వలసిందిగా ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీమతి రేబాల దమయంతీదేవి మాట్లాడుతూ ఇంకా హైదరాబాద్‌లోవున్న సమైక్యవాదులు తమ సొంత నియోజకవర్గాలకు వచ్చి ప్రజలలో పాటుగా జై ఆంధ్ర ఉద్యమంలో పాల్గొనాలని కోరారు.

ఆంధ్రప్రజాపరిషత్ (నెల్లూరు) సభ్యుడు శ్రీ సోమిరెడ్డి రాజగోపాలరెడ్డి మాట్లాడుతూ ఆనం కుటుంబం ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా ప్రవర్తించినదని ఆరోపించారు.సమైక్యవాదులను ఒక కంట కనిపెట్టి వుండవలసిందిగా ప్రజలను ఆయన హెచ్చరించారు. ప్రధానమంత్రి ఒకవైపు వేర్పాటువాదులను చర్చలకు పిలుస్తూ మరొకవైపు సమైక్యవాదులను విద్రోహచర్యకు పురికొల్పుతున్నారని ఆయన విమర్శించారు. మాజీ శాసన సభ్యుడు శ్రీ ధనేళ్లనరసింహం సింహపురిఖడ్గ తిక్కనవర్ధితమని గుర్తుచేస్తూ ప్రజలు సమైక్యంగా వుండాలని ఉద్బోధించారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు ప్రధానమంత్రి అంగీకరించకపోయినట్లయితే నిజంగానే విప్లవం వస్తుందని ఆయన హెచ్చరించారు.

నెల్లూరుజిల్లా ఆంధ్రసేన అధ్యక్షుడు శ్రీ పి. చాల్కపల్లిరెడ్డి ఆంధ్రసేన ఇకపై సుందరి డక్షిణాది సేవగా దూసుకుపోతుందని, దక్షిణాది, ఉత్తరాది వేర్పాటుకు కృషిచేస్తుందని ప్రకటించారు. ఆంధ్ర ఉద్యమానికి మద్దాయి దేశం (అమెరికా) సిద్ధత పున్నదని శ్రీ సంద్రజిత్‌యాదవ్ చేసిన ప్రకటనను ఆయన ఖండించారు.

గెజిటెడ్ అధికారుల తరపున శ్రీ ఎ. రమేష్ మాట్లాడుతూ శ్రీ సుబ్బారెడ్డి చర్చలు ఫలప్రదం కావలన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. శ్రీ కోయారాబత్తిన చిన్నయ్య, నెల్లూరు ఎన్. జి. వో ల అధ్యక్షుడు శ్రీ జితేంద్రబాబు, ప్రధానోపాధ్యాయుల సంఘం కార్యదర్శి శ్రీ వరదయ్య, శ్రీ ఇ.వి. చిన్నయ్య, శ్రీ డబ్ల్యు. కృష్ణారావు, శ్రీ ఎం. సుందరాచారి, ఎం. ఏ. ఖాదర్, సి. వి. నరసింహం, దువ్వూరి శేషయ్య, కుమారి సుశీలమ్మ ప్రభృతులు కూడా మాట్లాడారు. సభకు వృద్ధ కాంగ్రెస్‌వాది శ్రీ పోరుగంటి వెంకటసుబ్బయ్య అధ్యక్షత వహించారు. ప్రజా కవి మోనా గేయాలు చదివారు.

———:o:———

సామర్లకోట మునిసిపల్ టీచర్ల దురవస్థ

నాయకుల విమర్శ

కాకినాడ, మార్చి 5: 12 మాసాలుగా జీతాలులేక దుర్భరపరిస్థితిని ఎదుర్కొంటూ నిస్సహాయ స్థితిలో వున్న సామర్లకోట మునిసిపల్ ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించడానికి ప్రభుత్వం తక్షణం ఆ మునిసిపాలిటీకి నిధులను విడుదల చేయాలని, లేదా మునిసిపాలిటీ నిర్వహణలో వున్న విద్య సంస్థలను ప్రభుత్వం స్వాధీనపరుచుకుని సక్రమంగా జీతాలు చెల్లించే ఏర్పాటు చేయాలని పలువురు ఉపాధ్యాయ నాయకులు కోరారు.

మరి కొన్ని మునిసిపాలిటీలలో ఉపాధ్యాయులకు నెలల తరబడి జీతాలు అందడం లేదని వారు విమర్శించారు.

రాష్ట్ర ఉపాధ్యాయ కార్యాచరణ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ వల్లభనేని ప్రభాకరరావు, రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు శ్రీ పుల్లాబొట్ట శ్రీరామమూర్తి, రాష్ట్ర ఉపాధ్యాయ కార్యాచరణ సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ నోరి రామశర్మ, రాష్ట్ర ఉపాధ్యాయ పరిషత్ సంయుక్త కార్యదర్శి శ్రీ మారెళ్ల పూడి వీరభద్రరావు ఈ ప్రకటనపై సంతకం చేశారు.

ప్రత్యేకాంధ్ర సాధనకు కాంగ్రెసు కార్యాచరణ సమితి కృషి

—శ్రీ వెంగళరెడ్డి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 5 : గుంటూరు జిల్లా పరిషత్ అధ్యక్షుడు, ఆంధ్రకాంగ్రెస్ కార్యాచరణ సమితి సభ్యుడు శ్రీ కాసువెంగళ రెడ్డి నిన్న శ్రీ ఎస్. బి. సి. బి. కె. సత్యనారాయణరావుతో కలసి ఇక్కడకు వచ్చారు.

సమ్మెచేస్తున్న ఎన్. జి. వో.లకు బుజ్జగింపులు అందజేయడానికి వివిధ సంస్థలతోను, ఆర్థిక సంస్థలతోను వీరు చర్చలు జరుపుతారు.

ఎన్ని కష్టాలు వచ్చినా సమ్మె కొనసాగించడానికే నిర్ణయిస్తూ ఎన్. జి. వో.ల సంఘం ప్రకటించినందుకు శ్రీ వెంగళరెడ్డి హర్షం తెలిపారు. ఎన్. జి. వో.లకు ఆర్థిక సహాయం లభించేటట్లు కృషి చేస్తానని ఆయన హామీ యిచ్చారు.

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ఢిల్లీ వెళ్ళడానికి కార్యాచరణ సమితి అంగీకరిస్తూ తీసుకున్న నైతికమైన నిర్ణయం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థలో సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని దవుర్జన్య పద్ధతుల ద్వారా కాక, పరిస్పర చర్చల ద్వారానే సాధించుకోగలమని అన్నారు.

భీభత్సత సమస్యకు సత్వర పరిష్కారాన్ని కనుగొనాలని ప్రధానమంత్రి చాలా ఆతృతచెందుతున్నట్లు ఆమెతో తాను జరిపిన చర్చల వల్ల తేలిందని, అందుచేత సమస్య పరిష్కారానికి అన్ని వర్గాల ప్రజలు ప్రధానికి ఒక అవకాశం యివ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఢిల్లీ చర్చలు ప్రత్యేకఆంధ్ర రాష్ట్ర సాధనకు అనుకూలంగా ఉండక పోతే ప్రత్యేక రాష్ట్రసాధనకు ప్రజలకు నాయకత్వం వహించడానికై ఆంధ్ర కాంగ్రెసు కార్యాచరణ సమితి ఒక కార్యక్రమాన్ని రూపొందించగలదని ఆయన తెలిపారు.

ఆంధ్రకాంగ్రెసు కార్యాచరణ సమితి చిత్తశుద్ధితో చేస్తున్న కృషిని కించపరచి ప్రజలను పెడత్రోవ పట్టించజూస్తున్న కొంతమంది బాధ్యతగల నాయకుల వైఖరి పట్ల శ్రీ వెంగళరెడ్డి విచారవ్యక్తం పరచారు.

ప్రత్యేకాంధ్ర కోసం పోరాడుతున్న ఇతర సంస్థలవారు కూడా ముందుకు వచ్చి లక్ష్య సాధనకై తమతో సహకరించవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

వారంట్లు లేకుండా అరెస్టులు

కాశీబుగ్గ ఆంధ్రసేన అధ్యక్షుని ఖండన

పలాస, మార్చి 5:ఆంధ్రసేన ఉద్యమకారులను వారంట్లు లేకుండా అరెస్టు చేస్తున్నారని కాశీబుగ్గ ఆంధ్రసేన అధ్యక్షుడు శ్రీ శిరపు మల్లేశ్వరరావు ఒక ప్రకటన చేస్తూ ఇలాంటి చర్యలను వెంటనే విరమించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరారు. ఆంధ్రలోని ఉద్రిక్త పరిస్థితి నివారణకు రాష్ట్రాన్ని వెంటనే విభజించాలనీ, ఆంధ్ర ఉద్యమకారులను నిడుదల చేయాలనీ ఆయన కోరారు.

గుంటూరు పట్టణ 4వ శ్రేణి ఉద్యోగుల సంఘం

గుంటూరు, మార్చి 5: గుంటూరు జిల్లా 4వ తరగతి సిబ్బంది సాధారణ సమావేశం శ్రీ కె. కొండయ్య అధ్యక్షతన జరిగింది. ఈ క్రింది కార్యవర్గమును పట్టణ విభాగానికి ఎన్నుకొన్నారు. అధ్యక్షులు శ్రీ సి. సీతారామయ్య. అసోసియేటు అధ్యక్షులు షేక్ మదార్, ఉపాధ్యక్షులు శ్రీ ఎన్. నారాయణ, టి. జోసెఫ్. కార్యదర్శి శ్రీ ఎం. భద్రయ్య. సంయుక్త కార్యదర్శులు శ్రీ ఒ. వెంకటేశ్వర్లు, బి. సి. హెచ్. సుబ్బారావు, సి. హెచ్. వెంకటరెడ్డి, కోశాధికారి ఎల్. లక్ష్మీనరసులు. (స్వ.వి.)

సగుచ్ అయిల్ ఇంజన్లు



ఎల్లప్పుడు రెడీ స్టాకు దొరుకును
రెడీస్టాకు : 5–6– 8– 10 మంది 30 హార్సు పవర్లు వరకు.
అడ్రసు: హిందుస్థాన్ మెషిన్ క్రాఫ్ట్, 286, లింగిచెట్టి వీధి, మద్రాసు–1
ఏజెంట్లు కావలెను

మీ పంటలను కీటకములు నాశనం చేయకుండా అరికట్టుటకు
రోగోర్ మరియు హెలియోటాక్స్
ఈ ఆధునిక శాస్త్రీయ క్రిమినాశనిలో మీ వ్రత్తి, మిరప, పూరగాయలు మరియు వేడుకనగ పంటలను సురక్షితంగా, ఆరోగ్యంగా ఉంచగలదు–దీనివలన మీకు అధిక పంటల ద్వారా అధిక ఆదాయం లభించగలదు.
* మనుష్యులకు మరియు జంతువులకు విరోధాయకరం.
వూర్తి వివరాలకు వ్రాయండి.
రాలీస్ ఇండియా లిమిటెడ్
ఫస్టు లైన్ అండ్ పెస్టిసైడ్స్ డివిజన్
81 రేసన్ స్ట్రీట్ లాంబాయి.1.
మద్రాసు, కలకత్తా, లోనూ కనగలరు
TATA-FISON RALLIS



కృష్ణాజిల్లా రెవిన్యూ గెజిటెడ్ ఉద్యోగులు

నిజయవాడ, మార్చి 5: కృష్ణాజిల్లాలో రెవిన్యూ శాఖకు చెందిన అందరు గెజిటెడ్ అధికారులు, బి.డి.ఒ.లు

ఇంగ్లీషు టైపు రైటింగ్ పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, మార్చి 5: 1972 అక్టోబరు, నవంబరు నెలలలో జరిగిన ఇంగ్లీషు టైప్ రైటింగ్ పరీక్షలలో ఈ దిగువ రిజిస్టర్ నంబర్లు గల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు.

లోయర్ గ్రేడ్

ఏరంగల్ : 22487 94 96 97 506 10 32 35 38 46 66 67 71 73 75 76 79 84 86 88 96 98 99 601 15 19 40 43 46 48 49 60 64 65 725 29 33 43 53 55 59 60 61 68 65 66 67 69 70 73 79 87 802 03 05 06 09 14 19 26 27 39 44 49 59 61 62 63 65 66 67 78 81 87 93 94 902 06 21 30 31 36 38 40 43 53 55 58 61 75 77 80 82 89 93 23000 2 4 6 12 29 32 56 66 81 82 85 97 104 5 12 15 23 28 29 48 60 61 62 64 69 71 74 76 86 85 90 90 91 92 202 10 11 33 31 33 34 40 51 56 58 59 60 61 71 86 93 96 98 99 300 14 17 25 26 32 38 48 53 54 72 73 78 80 82 86 94 95 404 21 22 32 33 39 41 44 559 73 83

నిజామాబాద్ : 23598 603 09 15 20 46 49 51 53 54 56 60 67 87 94 702 05 06 09 10 11 18 30 31 38 40 58 65 66 68 72 73 81 82 88 88 93 99 801 09 12 13 16 30 35 37 48 49 63 65 67 69 73 76 929 30 32 36 24005

కరీంనగర్:24029 35 36 37 41 42 45 49 50 53 67 73 74 76 77 78 81 96 100 02 03 05 11 12 17 23 34 39 43 81 83 92 95 202 04 24 25 28 29 30 32 38 42 46 50 63 65 72 75 83 85 86 87 88 89 90 99 300 01 03 04 06 10 14 22 23 24 30 37 43 44 46 73 85 87 88 92 95 403 04 07 18.

మహబూబ్‌నగర్ : 24475 76 77 84 87 89 95 96 503 37 56 65 80 83 85 614 87 38 39 46 64 72

నల్గొండ : 24724 25 30 32 33 34 35 37 38 48 55 57 59 60 61 63 68 71 72 82 99 803 11 13 16 41 44 55 65 67 68 69 72 90 93 95 96 903 04 24 29 37 39 46 49 51 55 57 58 74 75 81 83 5034 35

ఖమ్మం: 25048 55 63 69 74 81 87 97 99 101 02 18 22 24 30 40 44 45 50 52 61 64 65 67 69 70 74 77 79 86 92 204 05 08 09 11 13 34 36 38 40 42 43 44 46 53 64 66 67 69 71 73 74 75 80 85 87 89 90 91 93 94 97 300 02 04 06 13 14 15 39 44 49 50 52 54 58 62 64 70 71 72 74 75 76 413 16 18 20 21 38 40 43

కొత్తగూడెం : 25458 62 66 67 70 71 82 84 86 87 88 89 93 96 98 500 08 15 28 38 39 40 41 52 53 54 59 61 64 69 67 70 71 72 78 63 96 604 05 07 08 23 24 25 28 31 36 67.

సికింద్రాబాద్ : 25678 84 89 91 707 17 29 47 48 50 51 53 55 60 62 65 66 67 71 77 79 80 81 82 84 85 86 819 20 21 24 61 67 71 73 82 86 91 94 97 901 02 07 12 13 15 16 19 22 94 97 26003 05 18 21 83 100 21 23 35 52 56 62 65 68 70 77 83 93 94 95 97 215 18 23 27 29 31 32 34 56 68 80 83 87 97 98 300 11 13 23 24 35 44 48 54 59 62 64 66 67 72 75 76 79 87 90 407 09 14 20 22 23 24 25 27 35 36 37 38 39 40 41 46 53 60 66 70 71 76 77 78 79 86 93 94 97 99 501 03 05 06 13 14 15 23 39 50 51 52 58 62 65 66 67 80 86 90 600 03 04 08 13 23 24 25 29 31 37 39 40 42 46 55 57 65 66 74 78 82 84 86 91 93 94 97 703 04 11 12 14 54 63 64 70 72 80 800 04 06 12 13 14 15 17 19 20 23 31 34 35 37 40 41 46 47 48 50 52 53 59 67 72 73 74 83 84 85 87 89 90 92 96 97 98 902 03 13 14 16 17 18 19 23 31 33 40 41 48 50 51 53 63 66 73 79 92 7002 03 07 08 19 21 30 31 45 56 61 62 70 73 76 81 83 84 85 86 88 105 06 09 11 13 15 16 17 48 54 55 63 65 68 71 72 73 78 79 83 84 86 88 89 91 216 18 22 30 35 37 39 41 43 44 62 63 64 65 67 68 70 85 86 87 89 92 93 95 98 301 26 31 33 34 35 37 40 43 47 53 54 74 77 83 84 87 88 91 95 99 400 25 29 36 42 45 46 50 72 77 88 92 94 99 505 08 14 23 34 35 36 41 42 46 48 63 623 24 27 29 30 31 33 35 37 39 41 43 57 62 63 64 65 67 69 70 71 73 74 81 83 84 86 88 89 90 92 94 96 98 725 33 36 38 42 49 52 60 63 65 69 75 76 92 99 804 07 12 14 18 20 53

28054 55 58 60 61 62 63 65 67 70 75 81 82 102 04 05 06 10 13 18 19 20 35 37 38 39 40 42 43 44 46 49 50 53 58 79 83 224 33 44 45 3.

హైదరాబాద్: 28246 47 52 58 60 67 70, 72 77 79 80 84 306 09 11 15 35 44 47 49 51 52 55 56 62 72 84 87 92 412 13 17 18 26 34 35 45 55 58 61 63 64 66 73 79 88 95 98 99 522 23 24 26 27 40 43 44 47 51 53 61 62 67 70 73 74 75 84 85 91 92 94 95 610 12 15 26 30 32 43 49 61 62 67 69 70 73 75 77 78 81 86 87 89 91 717 18 19 21 23 26 27 35 36 38 50 51 52 88 94 96 98 99 804 05 06 09 12 16 17 19 27 35 41 43 45 53 84 88 901 05 14 24 36 54 77 81 95 9002 09 20 24 30 32 44 69 74 76 83 94 95 96 101 03 06 27 30 33 34 40 41 42 44 46 49 50 59 72 74 77 78 82 85 86 89 90 96 97 201 03 05 07 08 09 11 18 22 25 26 27 28 31 34 35 36 39 40 41 42 46 47 48 49 51 53 54 69 74 80 81 302 05 09 10 23 24 45 46 58 64 68 70 72 77 81 86 87 94 98 400 03 08 12 14 29 32 35 40 52 54 56 59 81 85 86 505 08 09 11 13 27 28 29 30 33 34 35 37 64 87 88 603 20 24 25 37 59 62 64 70 73 74 78 82 85 90 701 04 10 12 13 14 15 16 17 21 23 27 28 30 31 32 39 40 44 48 69 70 71 72 73 74 79 83 84 85 88 93 94 95 96 98 802 38 39 42 43 44 48 50 51 52 53 54 55 57 60 83 84 91 95 98 901 08 16 18 25 28 36 45 53 60 61 76 78 85 86 87 88 91 92 93 94

30001 02 03 05 06 07 11 13 20 22 45 66 69 70 71 73 78 79 81 82 83 84 85 86 87 88 90 113 14 15 16 18 19 21 23 24 28 43 45 46 48 49 54 66 85 91 95 97 202 03 07 12 13 28 35 42 44 63 65 330 32 33 44 48 49 58 60 67 74 75 76 87 96 404 05 16 17 20 31 35 39 40 45 47 48 73 74 76 77 78 81 82 91 93 505 07 18 22 23 24 30 33 36 37 41 43 52 76 77 79 87 606 09 12 14 15 51 54 55 57 70 80 82 86 92 703 24 28 44 45 52 56 57 72 76 80 800 24 31 35 64 65 67 69 919 23 25 26 33 34 35 36 37 40 41 42 44 51 52 54 65 68 82 88

1006 07 08 09 11 12 13 26 28 32 35 37 38 64 68 70 71 72 84 91 94 95 105 06 30 32 38 39 42 50 54 60 68 71 74 84 87 88 210 15 16 28 32 33 42 44 50 51 52 53 58 59 63 65 67 74 75 77 80 81 91 92 99 300 01 05 06 07 14 19 31 32 37 38 39 41 42 48 56 81 82 84 86 91 95 404 08 14 15 16 17 24 35 40 88 94 97 98 506 07 13 14 17 20 23 24 26 32 38 40 47 48 53 54 605 33 34 38 39 40 41 42 43 44 45 46 48 53 54 55 62 63 99 701 02 05 07 08 10 11 12 14 17 18 20 23 24 65 67 70 75 76 79 83 800 01 09 39 40 41 42 43 46 51 53 56 57 59 62 65 80 81 85 87 90 91 92 924 38 30 31 36 38 41 56 60 80 2000 03 27 28 30 31 34 38 39 41 42 45 46 57 65 70 75 76 77 78 79 84 87 89 96 100 02 04 07 18 20 21 22 31 37 57 58 90 203 04 10 13 14 21 22 25 30 33 38 53 54 60 66 69 72 74 76 77 78 80 81 94 313 14 20 22 23 24 27 33 37 42 45 50 51 55 414 30 40 43 55 56 57 59 60 62 63 67 83 85 86 88 502 06 08 23 24 25 27 29 32 38 40 41 58 66 69 73 84 85 95 99 603 12 17 33 37 55 56 59 64 82 85 86 91 92 701 04 09 21 31 33 36 37 51 52 54 58 59 69 74 77 79 85 88 99 801 03 12 13 14 15 27 28 31 32 34 40 42 44 50 51 60 62 63 84 87 88 91 92 93 99 900 08 11 12 13 16 19 32 56 60 64 65 66 69 73 75 76 92

3002 14 14 29 30 32 33 35 36 51 63 65 66 75 76 77 78 79 80 82 83 118 22 23 26 31 34 35 39 42 43 44 46 53 54 56 59 78 94 99 208 11 12 19 31 32 33 37 39 59 80 81 86 88 301 05 11 13 14 15 19 22 24 29 33 422 29 47 53 58 61 67 71 72 79 88 90 91 93 94 500 05 12 33 34 39 40 41 43 45 46 47 82 85 97 600 01 02 04 07 11 22 23 25 38 50 51 56 57 59 60 79 81 86 88 96 702 03 04 07 10 13 15 18 33 35 41 42 43 45 51 57 80 90 95 96 97 99 800 02 03 04 05 06 08 09 12 19 23 25 27 30 34 37 39 53 58 59 60 61 63 64 66 67 77 84 85 87 88 89 90 91 93 94 96 97 99 918 19 40 41 42 45 50 51 52 53 54 55 58 62 66 68 84 85

34010 11 12 18 20 21 31 32 34 41 71 74 76 77 80 94 95 96 99 101 03 05 06 07 08 10 15 25 28 64 66 84 88 90 96 210 13 14 15 17 22 23 47 48 53 55 58 62 302 09 11 19 24 28 30 35 36 38 40 52 60 61 65 67 69 70 75 76 80 81 83 84 414 15 18 23 24 29 33 37 41 54 55 58 62 63 64 74 77 80 87 88 89 93 94 503 04 13 14 15 17 23 25 27 29 31 32 58 65 66 68 69 70 73 75 610 20 21 25 26 27 34 43 50 59 63

35011.

మచిలీపట్నం : 24694 701 07.

ఈ క్రింది అభ్యర్థుల పరీక్షా ఫలితాలు తర్వాత ప్రకటింపబడును.

విజయనగరం : 829 929

కాకినాడ : 4570

రామచంద్రపురం : 5689

విజయవాడ : 11137

మచిలీపట్నం : 11804 959 12447 16991 17091

సికింద్రాబాద్ : 27761 28115 28087

హైదరాబాద్ : 28395 96 855 29532 29608 30616 32445 577 78 33770 34008 09

నిజామాబాద్ : 24706

హయ్యర్ గ్రేడ్

ఏరంగల్ : 22501 02 12 13 54 56 622 24 30 32 34 73 74 77 78 79 80 81 701 04 21 92 95 822 25 33 35 71 74 75 913 64 87 88 23001 14 37 38 39 45 52 53 68 77 78 126 27 53 59 204 27 65 66 67 68 309 65 66 84 85 400 01 06 561 62 64 66 75 84 3

నిజామాబాద్ : 23624 719 29 59 76 854 56 80 934 35 24009 12

కరీంనగర్ : 24124 60 67 70 71 212 20 394 412 69

మహబూబ్ నగర్: 24521 27 70 86 88 89 602 05 60

మచిలీపట్నం — లేరు.

నల్గొండ : 24750 53 76 77 79 91 94 830 46 47 48 60 82 906 09 25022 29 33.

ఖమ్మం : 25045 57 58 59 96 110 20 33 55 97 216 19 25 26 55 57 58 59 328 29 30 68 427 28 29 34.

కొత్తగూడెం : 25445 48 80 569 75 601 09 11 20 27 33.

సికింద్రాబాద్ :— 25721 31 33 37 44 45 74 98 99 800 02 32 65 66 948 50 51 55 62

26037 39 137 42 54 59 290 96 303 05 07 08 82 401 05 10 50 56 61 84 98 517 48 73 75 78 96 98 99 651 725 28 29 34 53 59 74 86 87 90 94 99 824 66 71 99 901 04 05 09 36 56 84 87 88

27014 35 66 94 121 25 26 44 67 95 205 32 74 304 09 16 17 23 404 22 79 588 91 602 03 12 13 15 16 17 20 52 707 12 16 85 801

28053 79 84 87 90 98 127 78 80

హైదరాబాద్: 28291 94 95 96 361 401 08 28 31 37 49 68 70 89 520 88 89 99 622 66 99 700 01 40 48 860

29048 87 112 56 57 66 214 16 56 59 91 93 332 33 47 53 61 93 517 20 40 607 19 28 41 751 56 57 58 59 61 810 16 19 23 25 26 27 28 62 65 72 85 86 903 04 06 07 10 12 13 96 98

30015 18 33 34 57 96 101 04 30 131 60 65 99 216 19 71 321 22 23 26 52 55 56 62 79 400 10 15 62 67 71 502 55 64 617 43 62 65 722 63 64 69 805 07 37 74 912 30 31 46 47 57 73 91 94

31020 40 48 84 86 116 19 95 205 11 12 26 45 48 49 55 57 71 86 361 62 64 65 66 68 70 78 465 68 70 71 86 565 66 69 72 79 94 98 612 16 18 19 21 22 24 26 27 86 92 730 33 38 63 822 24 26 27 30 31 34 35 904 05 11 48 63 64 87 88 93

32004 08 13 24 113 16 65 69 70 72 74 80 262 63 362 419 46 53 70 75 92 96 97 99 500 11 14 15 52 55 629 31 32 68 70 74 81 99 700 16 30 48 62 82 94 96 866 71 73 74 934 35 37 55 96

33047 57 59 70 71 72 84 87 96 161 62 74 77 214 300 02 26 27 35 92 93 94 435 522 26 27 31 48 49 55 87 90 92 613 17 94 714 38 50 93 98 824 49 80 904 21 24 27 28 71 75 76

34056 60 61 62 81 92 130 37 39 52 69 73 79 271 76 94 307 26 91 92 96 409 50 51 65 66 69 508 664 67 69 73 79 89 90 92 96 978

ఈ క్రింది అభ్యర్థుల ఫలితాలు తర్వాత ప్రకటింపబడును.

సికింద్రాబాద్ : 26878

హైదరాబాద్ : 29935 31961

పారిశ్రామికులధోరణిపై రాష్ట్ర ఐ. ఎన్. టి. యు. సి. విమర్శ

హైదరాబాద్, మార్చి 5: పరిశ్రమల్లో కార్మికులు ఆనరా చేసుకుని, వివిధ సంక్షేమ నిర్వాహకులు రిక్రియేషన్ సెంటర్ లేదా లాకౌట్ లకు పాల్పడడాన్ని ఐ. ఎన్. టి. యు. సి. రాష్ట్రశాఖ కార్యవర్గం విమర్శించింది.

నిన్న జరిగిన కార్యవర్గ సమావేశానికి రాష్ట్ర ఐ. ఎన్. టి. యు. సి. అధ్యక్షులు శ్రీ టి. గోవిందసింగ్ అధ్యక్షత వహించారు.

అత్యవసర వస్తువుల ధరలను అచ్చితంగా అదుపు చేయవలసిందని ప్రభుత్వాన్ని కార్యవర్గం అభ్యర్థించింది.

రిక్రియేషన్, ధరల పెరుగుదల, విద్యుచ్ఛక్తి కొరత, మంచినీటి సదుపాయాలు వంటి ప్రధాన సమస్యల పరిశీలనకు హైదరాబాద్‌లో కార్మికుల సదస్సు జరపాలని కార్యవర్గం నిర్ణయించింది. సదస్సు జరిగే తేది, స్థలం తర్వాత నిర్ణయించబడతాయి.

కేంద్ర కార్మికశాఖ ఉపమంత్రి శ్రీ జి. వెంకటస్వామికూడా నిన్నటి సమావేశానికి హాజరయ్యారు. సభ్యులు ఆయనకు హార్దిక పూర్వకంగా స్వాగతమిచ్చారు.

సభ్యుల అభినందనలకు శ్రీ వెంకటస్వామి సమాధానమిస్తూ, కార్మికుల స్థాయిని, జీవన స్థాయిని పెంచడానికి వీలుగా గాంధేయ సిద్ధాంతాల పరవడిలో కార్మికోద్యమాన్ని పటిష్టం చేయవలసిందని కార్మికులను ఉద్బోధించారు.

దేశంలో కార్మికుల పరిస్థితులను మెరుగు పర్చడానికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ కృత నిశ్చయంతో వున్నారని ఆయన అన్నారు. ప్రధానికి సర్వవిధాల సహకార మివ్వవలసిందని ఆయన కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ గోవిందసింగ్ అధ్యక్షోపన్యాసం చేస్తూ ధరల అదుపునకు ప్రభుత్వం వెంటనే చర్య గైకొనాలని లేకపోతే రాష్ట్ర కార్మికులలో అశాంతి ఏర్పడుతుందని హెచ్చరించారు. సంఘటనా కార్యదర్శి శ్రీ ఎన్. ఆర్. పుట్టేశ్ సందర్భ సమర్పణ చేశారు.

ఎన్. జి. వో. లకు టి. టి. డి. అధికారుల సహాయం

తిరుమల, మార్చి 5 : టి. టి. డి. అధికారుల సంఘంవారు, శ్రీ రామస్వామిరెడ్డి ఆధ్వర్యమున 2500 కె. జి. ల బియ్యం సమ్మె చేస్తున్న తిరుపతి ఎన్. జి. ఒ.(నాల్గవ తరగతి ఉద్యోగులకు) విరాళంగా పంచి పెట్టారు. (స్వ. వి.)

శ్రీ కొండేటి సత్యం అరెస్టుకు నిరసన

కాకినాడ, మార్చి 5 : ఆంధ్ర రాష్ట్ర ఉద్యోగుల రెంటల్స్, లీజర్స్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కొండేటి సత్యం అరెస్టును నిరసిస్తూ తూర్పుగోదావరిజిల్లా అధ్యక్షుడు లెంటర్స్, లీజర్స్ సంఘం అత్యవసర సమావేశం తీర్మానించింది.

ఆంధ్రప్రదేశ్ విజ్ఞాన శాస్త్రం అకాడెమి దశమ వార్షికోత్సవాలు

హైదరాబాద్, మార్చి 5 : ఆంధ్రప్రదేశ్ విజ్ఞాన శాస్త్రం అకాడెమి దశమ వార్షికోత్సవాలు మార్చి 8వ తేదీన జరుపుకోనుంటుంది. రాష్ట్ర గవర్నర్ శ్రీ ఖండూభాయ్‌దేశాయ్ ఆ దశమ వార్షికోత్సవాలు ప్రారంభిస్తారు.

కె. ఎల్. కులకర్ణి

హన్మకొండ, మార్చి 5 : ఎస్సారెస్పీ చీఫ్ కమాండ్ ఏరియా అకౌంటింగ్ ఆఫీసర్ అడ్మినిస్ట్రేటర్ కె. ఎల్. కులకర్ణి నియమితులయ్యారు. డైరెక్ట్ అడ్మినిస్ట్రేటర్ ఎస్. కృష్ణస్వామి స్థానే ఆయన నియామకం జరిగింది. డైరెక్ట్ అడ్మినిస్ట్రేటర్ కార్యాలయం కోసం నిర్మాణ కేంద్రం అధ్యక్షులుగా కూడా కులకర్ణి క్వార్టర్లుగా నిలుస్తుంటి ఉన్నారు.

రోజూ 3 ఆటలు

విజయవాడ... శ్రీ వెంకటేశ్వర (ఎ.సి.)

వైజాగ్ ... జగదాంబ 70 ఎం. ఎం. (ఎ.సి.)

గుంటూరు.. నాజ్ అప్సర(ఎ.సి)

కాకినాడ ... థియేటర్ స్వప్న (ఎ.సి.)

తండ్రి కుమారుల పాత్రలలో భల్మేంద్ర అద్భుతంగా నటించిన చిత్రం.

సమాధి

జయభారతి ఆర్టు పిక్చర్స్ కె. వి. రెడ్డి

నీడెడ్ : మెహబూబ్ ఎంటర్ ప్రైజెస్

పద్మనాభం సమర్పించు 1000 నవ్వుల హాస్యచిత్రం!

రక్షాబంధనలో పాండవులు

ఆజన్మ బ్రహ్మచారి

నిర్మాత అపురుషోత్తం

దర్శకత్వం పద్మనాభం

పెళ్ళి అబద్ధాలు చెప్పి ఒకపెళ్లి చెయ్యి అన్నారు పెద్దలు! పెళ్ళి వేషాలు పెళ్ళి నవ్వులతో ఒకపెళ్లి చేసిన ఒకయువకుని భగ్నకథ!

లక్ష్మీఫిలింస్

విజయవాడ ... శ్రీనివాసమహల్ * హైదరాబాద్ ... దీపక్

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.